

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు | సోమవారం 30 అక్టోబర్ 2023 | www.navatelangana.com

విచక్షణతో ఆలోచన చేసి ఓటు వేయాలి

- మల్లయ్యను ఓడించడం కోసం ఏకమైన అగ్రవర్ణాలు
- నాడు తుంగతుర్తి హత్యా రాజకీయాలతో రక్తపుటేరులు..నేడు కాళేశ్వరంజలాలతో సస్యశ్యామలం
- కోదాడలో రూ.10 కోట్లతో బీసీభవనం నిర్మిస్తా
- కాంగ్రెస్ వస్తే కరెంటు పని ఖతం
- కలియుగ వైకుంఠంగా యాదాద్రి
- కోదాడ, ఆలేరు, తిరుమలగిరి ప్రజా ఆశీర్వాద బహిరంగ సభల్లో సీఎం కేసీఆర్







నవతెలంగాణ-కోదాడ,తుంగతుర్తి,యాదగిరిగుట్ట

రాష్ట్రంలోని ప్రజలంతా విచక్షణతో ఆలోచన చేసి ఓటువేయాలని,కోదాడలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌ను ఓడించడానికి అగ్రవర్ణాలు ఏకమయ్యాయి. కోదాడలో రూ.10 కోట్లతో బీసీభవనం నిర్మిస్తా.నాడు తుంగతుర్తి హత్యారాజకీయాలతో రక్తపుటేరులు..నేడు కాళేశ్వరంజలాలతో సస్యశ్యామలైంది.కర్నాటకలో ఐదుగంటలు కరెంటు ఇస్తున్న ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తున్న తమపై సవాల్ విసరడం విడ్డూరంగా ఉంది.రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకొస్తే కరెంట్ పని ఖతమైంది.కలియుగవైకుంఠంగా యాదాద్రిని తీర్చిదిద్దాం.యాదాద్రిలో భూముల ధరలకు రెక్కలొచ్చాయని సీఎం కేసీఆర్ అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కోదాడ, తిరుమలగిరి మండలాల్లో, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు జరిగిన ప్రజాఆశీర్వాదసభల్లో సీఎం కేసీఆర్ మాట్లాడారు.

సీఎస్‌లో...



దళిత మహిళపై దాడిని ఖండిస్తున్నాం

- సీపీఐ(ఎం)జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి
- సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్లలో మాజీఎంపీటీసీ కవితకు పరామర్శ

8లో...

ఎన్నికల వ్యయాన్ని విధిగా నమోదు చేయాలి

- నవంబర్ 3 న ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకుల రాక
- అభ్యర్థి రూ.40 లక్షలకు మించి ఖర్చు చేయొద్దు
- జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ.కర్ణన్
- ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలతో సమీక్ష

8లో...





అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- విలేకర్ల సమావేశంలో శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

7లో...

నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

- సూర్యాపేట జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు

7లో...

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం అక్టోబర్ 30 2023 www.navatelangana.com

వడ్ల లోడు బోల్తా

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలోని దాచారం గ్రామానికి చెందిన జక్కలి జానయ్య ఆదివారం తన పొలంలో వరి కోసుకొని ధాన్యాన్ని శెట్టిపాలెం మిల్లుకు తరలిస్తూ ఉండగా కుక్కడం ఊరు బయట ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు దగ్గరలో వెనుక నుండి గుర్తుతెలియని వాహనం లోడ్‌తో ఉన్న ట్రాక్టర్ ట్రక్కును ఢీకొనగా బోరం పలిగి ట్రక్కు బోల్తాపడడంతో ట్రక్కులో ఉన్న ధాన్యం రోడ్డుపై పడి రోడ్డు కింది భాగంలో కాలువలో పడింది.దీంతో నాలుగుక్వింటాళ్ల ధాన్యం నేలపాలైంది.ప్రాణ నష్టం వాటిల్లలేదు.అనంతరం వేరే ట్రాక్టర్‌లో ధాన్యాన్ని ఎత్తుకొని బోర్లేట్ వారి క్రేన్ సహాయంతో రైతు ట్రక్కును లేపడం జరిగింది.

ఆరు నియోజకవర్గాలకు..

నవంబర్ 30న పోలింగ్

• కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలకు నవంబర్ 30 న పోలింగ్ జరుగనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నల్గొండ,మిర్యాలగూడ,దేవరకొండ,నకిరేకల్,నాగార్జున సాగర్, మునుగోడ్ ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలకు నవంబర్ 30 వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుం దన్నారు .సాయంత్రం 5 గంటల లోపల వరకు క్యూలో ఉన్న వారికి మాత్రమే ఓటు వేయడానికి అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

ఇంటింటికీ బీఎస్పీ ..గడపగడపకు ఏనుగు



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండలంలో ఎన్నికల ప్రచారాన్ని బీఎస్పీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఆదివారం నిర్వహించారు.మండల పరిధిలోని చిన్ననారా యణపురం , కొండపాకగూడెం, పోతినేనిపల్లి గ్రామాల్లో గడప గడపకు బొట్టు పెట్టుకుంటూ ఈసారి ఏనుగు గుర్తుకు ఓటేసి అసెంబ్లీకి పంపియాలని కోరారు. ప్రజల పక్షాల నిలబడతామని భరోసా కల్పిస్తున్నారు.'ఓటు హమారా.. సీటు తుమ్హారా.. నహి ఛలేగా' అంటున్నారు.బహుజనులను ఏకం చేసి రాజ్యాధికారం సాధిస్తామని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, చెరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, శేఖర్, వనజ, సంతోష్,రమేష్,శేఖర్, మస్తాన్,మహేష్, యోగి, ఉదయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్



మండల కేంద్రంలోని బడాయిగడ్డ కు చెందిన అరవ కన్నయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాగం రాఘవరెడ్డి ,బిఆర్ఎస్ నాయకుడు పగడాల సైదులు యాదవ్ ,పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల నాసర్ రెడ్డి లు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి మృతిడి కుటుంబాన్ని పరామర్శించారు.తక్షణ ఖర్చుల నిమిత్తం శాగం రాఘవరెడ్డి రు.10వేలు ,పగడాల సైదులు యాదవ్ రు.10వేలు ,ఆవుల నాసర్ రెడ్డి రు.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పసుపులేటి కృష్ణ, ఉప సర్పంచ్ వల్యాయి అంజయ్య, కో ఆప్షన్ నెంబర్ రహీం, నాగెండ్ల బ్రహ్మానంద రెడ్డి, వార్డ్ మెంబర్ రవి,నాగేశ్వరరావు,సైదులు, వజ్జ.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



• ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ అతిథి గోయల్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశు భ్రతతోనే ఆరోగ్యం సమకూరుతుందని ఇన్‌కమ్ టాక్స్ హైదరాబాద్ కమిషనర్ అతిథిగోయల్ పేర్కొన్నారు.ఐకేఎస్ బృందం ఆధ్వర్యంలో శనివారం నార్కట్‌పల్లి పట్టణంలోని జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో స్వేచ్ఛ పర్యవేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాల్లో విద్యార్థులతో కలిసి శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు.అనంతరం ఆ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్రత అనేది ఏ ఒక్క రోజుకు పరిమితం చేసేది కాదన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతిరోజు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఇంట్లో పరిశుభ్రత పాటించడంతోపాటు చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడానికి బాధ్యత వహించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు ఎన్‌సీసీ పరేడ్‌తో స్వాగతం పలికారు.స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న అధికారులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో ఘనంగా సన్మానించింది.సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈకార్యక్రమంలో ఇన్‌కమ్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ డిపి సుధాకర్‌నాయక్, ఇన్‌కం టాక్స్ అధికారి రాజ్‌కుమార్, జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్‌సిఓ షకీనా, ఎంపీడీఓ గుండగోని యాదగిరిగౌడ్,ఎంపీఓ సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ బిల్ కిస్ జాహని, పంచాయితీ కార్యదర్శి షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే గులాబీ జెండా ఎగరాలి..కేసీఆర్ రావాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



నల్లగొండలో రూ.1300 కోట్లతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి.మరో రెండు సంవత్సరాల్లో అవి పూర్తవుతాయి. అవి పూర్తి కావాలంటే మళ్ళీ నల్లగొండలో గులాబీ జెండా ఎగరాలే...కేసీఆర్ ప్రభుత్వమే రావాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు.ప్రచారంలో భాగంగా ఆదివారం నల్లగొండ పట్టణంలోని 17, 16, 15వ వార్డుల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారం ఆశీర్వచనాలు కావాలని చైతన్యవంతులైన నల్లగొండ ప్రజలు నల్లగొండ అభివృద్ధిని చూసి తనను తప్పక మళ్ళీ గెలిపిస్తారని విశ్వాసం తమకు ఉందన్నారు.నల్లగొండలో నాలుగు సార్లు గెలిచిన కోమటిరెడ్డి ఎక్కడ ఉన్నాడో ప్రజలు ప్రశ్నించాలని కోరారు.నిరంతరం ప్రజల మధ్య 365 రోజులు ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ మీ మధ్యన ఉన్నానన్నారు.గతంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన కోమటిరెడ్డి బత్తాయి మార్కెట్, మెడికల్ కాలేజ్ తెస్తానన్నాడు, ఐటీ మంత్రిగా ఐటీ హబ్ ఏర్పాటు చేస్తానన్నాడు.వీటిలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని, పానగల్, మర్రిగూడ, బైపాస్ రోడ్ ల లో ఫ్లైఓవర్ నిర్మించకుండా పదుల సంఖ్యలో ప్రజల ప్రాణాలు బలిగొన్నాడన్నారు. ఇప్పుడు ఆ రెండు ఫ్లై ఓవర్‌లలో పానగల్ ఫ్లైఓవర్ పూర్తయిందన్నారు.మర్రిగూడ ఫ్లైఓవర్ నిర్మాణం శరవేగంగా అవుతుందన్నారు. తాను నిరంతరం ప్రజలకు ప్రజల మధ్య ఉంటూ ప్రజల్ని నమ్ముకున్నానని, కానీ కోమటిరెడ్డి నోట్ల కట్టలతో నాయకులను కొని వారిని నమ్ముకున్నాడన్నారు.అలాంటి వారికి సరైన గుణపాఠం చెప్పాలని కోరారు. నల్లగొండ అభివృద్ధి కొనసాగాలంటే రెండవసారిగా మీ సేవకుడిగా, రక్షకుడిగా కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,మెరుగు రాజవర్ధన్‌రెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, దొడ్డి రమేష్, ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కట్టా హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో కేసీఆర్‌కు 70 ఎంఎంలో సినిమా చూపిస్తా



నవతెలంగాణ-మునుగోడు

తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ కుటుంబానికి గుణపాఠం చెప్పాలని మునుగోడు ఉప ఎన్నికల్లో వంద మంది ఎమ్మెల్యేలతో వచ్చి నాకు 30 ఎంఎం సినిమా చూపిస్తే త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో గజ్వేల్ లో పోటీ చేసి కేసీఆర్‌కు 70ఎంఎంలో సినిమా చూపిస్తానని కాంగ్రెస్ మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటి సారిగా మునుగోడు నియోజకవర్గంలో ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మునుగోడు తన క్యాంప్ కార్యాలయం వరకు భారీగా కాన్వాయ్‌తో వచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో నాపై వంద మంది కౌరవులతో యుద్ధానికి వచ్చినప్పటికీ నా మీద ప్రేమతో మునుగోడు నియోజకవర్గం ప్రజలు 87 వేల ఓట్లు వేసి నైతిక విజయానికి అందించిన మునుగోడు నియోజకవర్గ ప్రజల అభిమానానికి మేరకే కాంగ్రెస్‌లో చేరానన్నారు.త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు మునుగోడు కాంగ్రెస్ విజయంతో పాటు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ గెలుపుకై కృషి చేసేందుకు మునుగోడు నియోజకవర్గ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు నల్లగొండ జిల్లాలో పొట్టి మంత్రిని బొడ గుండు లింగయ్యను దగ్గరుండి ఓడించడమే నా లక్ష్యమన్నారు. నన్ను నమ్ముకున్న ప్రజలకు సేవ చేసేందుకు ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరారు మునుగోడు టికెట్టు ఆశించిన చలమల్ల కృష్ణారెడ్డి పాల్వాయి శ్రీమంత్ రెడ్డి పున్న కైలాస నేతలతో కలిసి పనిచేసేందుకు ప్రత్యేకంగా ఆహ్వానించారు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ని గెలిపించి డిసెంబర్ 9న సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి బహుమతిగా ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో సమావేశంలో పీఏసీఎస్ చైర్మెన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోటి నారాయణ, దోటి ఎంకన్న, సర్పంచులు తాటికొండ సంతోష సైదులు, జాల వెంకన్న యాదవ్,నందిపాటి రాధా రమేష్, ఒంటెపాక జగన్, మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, సాగర్ల లింగస్వామి, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

టీచర్లకు సెలవులతో కూడిన వేతనమివ్వాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ గురుకుల టీచర్లకు వేతనంతో కూడిన జీతం ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే వెనకబడిన తరగతుల ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న బీసీ రెసిడెన్షియల్ గెస్ట్ టీచర్లకు దసరా సెలవులతో పాటు ఇతర హాలిడేస్‌కు సంబంధించిన జీతాన్ని కట్ చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4వేల మంది గెస్ట్ టీచర్లు పనిచేస్తున్నారని, వారికి ఈనెల పూర్తి జీతం ఇవ్వకుండా సెలవుల కారణం చూపుతూ జీతంలో కోత పెట్టడం అన్యాయమన్నారు.మైనార్టీ గురుకులాలు, సాంఘిక,గిరిజన సంక్షేమ గురుకులాల్లో గెస్ట్ టీచర్లకు మాత్రం నెల రోజుల వేతనం ఇస్తూ కేవలం బీసీ గురుకులాల్లో పనిచేసే వారికి మాత్రం మొండిచేయి చూపడం తగదన్నారు.



కేంద్ర బలగాలతో కవాతు నిర్వహణ

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలపరిధిలోని ఆగామోత్కూర్, కల్వలపాలెం, ఇందుగుల గ్రామాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా ఆదివారం రోజు రూరల్ సీఐ ముత్తినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కవాత్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎస్సై విజయ్‌కుమార్, మాడుగులపల్లి ఏఎస్ఐ జాఫర్,హెడ్‌కానిస్టేబుల్ వినోద్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | అక్టోబర్ 30,2023 | www.navatelangana.com



శంఖారావ సభకు బయల్దేరిన మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలో ఆదివారం జరుగుతున్న సీఎం కేసీఆర్ సమర శంఖారావసభకు తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్ నాయకులు,కార్యకర్తలు నడుమ డప్పు చప్పులతో ఘనమైన నినాదాలతో, భారీ జన సందోహంతో, ర్యాలీగా సభకు బయల్దేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తిరుమని యాదగిరి,దానియేలు, అఖిల్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తాం

- ఎన్నికల నిర్వహణలో పారదర్శకత పాటిస్తాం
- జిల్లాలో వందశాతం పోలింగ్ జరిగేలా కృషి చేస్తాం
- చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం
- ప్రలోభాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం
- 'నవతెలంగాణ' ముఖాముఖిగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలోని నాలుగు నియోజకవార్గలలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.ఆదివారం ఆయన నవంబర్ 30న జరుగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల ఏర్పాట్లపై 'నవతెలంగాణ 'తో ముఖాముఖిగా మాట్లాడారు.సూర్యాపేట జిల్లాలో ఉన్న హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో మొత్తం 9,63,777 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 4,75,375 మంది పురుషుల ఓట్లు, 4,88,345 మహిళల ఓట్లు, 57 థర్డ్ జండర్ ఓట్లు ఉన్నాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,42,71, కోదాడ నియోజకవర్గంలో మొత్తం 2,37,289 ఓట్లు , సూర్యాపేట నియోజకవర్గంలో మొత్తం 2,35,221 ఓట్లు, తుంగతూర్తి నియోజకవర్గంలో 2,48,556 ఓట్లు ఉన్నాయి. కాగా గత ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో 90 శాతం లోపే పోలింగ్ నమోదైంది.ఈ ఎన్నికల్లో 100 శాతం పోలింగ్ నమోదుకు కృషి చేస్తున్నాం. అదే విదంగా 80 ఏండ్లకు పైబడిన వృద్దులు, వికలాంగులకు ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కల్పించింది. జిల్లాలో 80 ఏండ్లకు పైబడిన 15,881 మంది, వికలాంగ ఓటర్లు 17,214 మంది ఉన్నారు. వీరు దరఖాస్తు చేసుకుంటే పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పిస్తాం. పోలింగ్ కేంద్రానికి వచ్చేందుకు కూడా ప్రత్యేక రవాణా సౌకర్య కల్పిస్తాం.

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు..

నామినేషన్ల ప్రక్రియకు ఏర్పాట్లు జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జిల్లాలోని నాలుగు నియోజకవర్గ కేంద్రాల్లోనే నవంబరు 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తాం. అనంతరం 13వ తేదీన నామినేషన్ల పరిశీలన, 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. ఆ తరువాత పోటీలో ఉన్న అభ్యర్ధులకు గుర్తులు కేటాయిస్తాం. నవంబరు 30న జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్నాం. డిసెంబరు3 తేదీన జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఉంటుంది.పోలింగ్ యంత్రాలు, సిబ్బంది సిద్ధం జిల్లాలో ఎన్నికలకు సంబంధించి అవసరమైన ఓటింగ్ యంత్రాలు, సిబ్బందిని సిద్ధం చేశాం. జిల్లాలో బ్యాలెట్ యూనిట్ 2,435, కంట్రోల్ యూనిట్లు 1,811 వివ్‌ప్యాట్ 1863 అందుబాటులో ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం. నాలుగు నియోజక వర్గాలలో పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీలం కేటాయింపునకు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి పోలింగ్ యంత్రాలను నియోజకవర్గాలకు తరలించాం.పోలింగ్ నిర్వహణకు 7200 పీవో, ఏపీఓ, ఓపీఓలతో పాటు మరి కొంత మంది సిబ్బందిని సిద్ధం చేశాం.

ప్రలోభాలపై ప్రత్యేక దృష్టి సారించాం

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల్లో ప్రలోభాలను నివారించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం.ఇందులో నగదు, విలువైన వస్తువుల రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇప్పటివరకు పోలీసు, ఇతర శాఖలు రూ.1,39,52,980 విలువ గల నగదు, వెండి, బంగారు ఆభరాణాలు స్వాధీనం చేసుకున్నాం. సరైన ఆదారాలు చూపిన 60 మంది రూ.84 లక్షలు రిలీజ్ చేశాం. మిగిలిన వారు సరైన ఆధారాలు చూపించాల్సి ఉంది. లేదంటే ఆదాయ పన్నుల శాఖకు వారికి అప్పగిస్తాం. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం, డబ్బు రవాణ కాకుండా నివారించేందకు జిల్లాను కలిపి ఇతర రాష్ట్రాల బార్డర్‌ల వద్ద ఇప్పటికే అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి గట్టి నిఘా పెడుతున్నాం. జిల్లాలో రామాపురం ఎక్స్‌రోడ్డు, చింత్రియాల, మట్టపల్లి, దొండపాడు, బుగ్గమాదారం, పులిచింతల, మహంకాళిగూడెం వద్ద అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం.

ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం..

జిల్లాలో ఈ ఎన్నికల్లో ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున వికలాంగలు ఉద్యోగులతో మొత్తం 4 పోలింగ్‌కేంద్రాలు, మహిళా ఉద్యోగులతో ప్రతి నియోజకవర్గానికి 5 చొప్పున మొత్తం 20, యువ ఉద్యోగులతో ప్రతి నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున 4 కేంద్రాలలో పోలింగ్ నిర్వహింస్తాము. జిల్లాలో 316 పోలింగ్‌కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించాం. వాటి వద్ద ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాలోని 1201 పోలింగ్‌గాను 50 శాతం కేంద్రంలో వెబ్ కాస్టింగ్ **నిర్వహిస్తాం వాటిల్లో మైక్రో అబ్జర్వర్లు ఉంటారు. వీడియో కెమెరాల రికార్డింగ్ ఏర్పాటు చేస్తాం.**

పోలీసుల సమన్వయంతో పూర్తి బందోబస్తు...

జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.ఎక్కడా అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఎస్పీతో సమన్వయంతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాం. జిల్లాలోని పోలీస్ సిబ్బందితో పాటు 76 సెక్షన్ల పారామిలిటరీ బలగాలు ఎన్నికల విధుల్లో పాల్గొననున్నాయి.ప్రతి నియోజకవర్గానికి మూడు చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వేలైన్స్ టీమ్స్, మండలానికి ఒక ఎంసీసీ టీమ్ ఏర్పాటు చేశాం. జిల్లాలో మొత్తం 1,201 పోలింగ్ కేంద్రాలకు పోలీస్ అధికారులు 12 రూట్లు ఏర్పాటు చేశారు. మద్యం, అక్రమంగా డబ్బు, ఎలాంటి ధ్రువపత్రాలు లేని ఆభరణాలు పట్టుకున్నారు.సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకనిఘా ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల సందర్భంగా లైసెన్స్ ఉన్న ఆయుధాలను డిపాజిట్ చేయడం, రౌడీలు, కేడీలు, అనుమానితులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని బైండోవర్ చేస్తున్నారు. దీంతో పాటు సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. ఎక్కడైనా ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించినట్టు దృష్టికి వస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఓటర్లు ప్రశాంతంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు.

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఇందిర

నవతెలంగాణ-సూర్యాపేట

ఆత్మకూరుఎస్ మండలపరిధిలోని ఇస్తాళపురం, ముక్కుడుదేవులపల్లి ఎంపీటీసీ చెరుకు ఇందిర తన పదవికి రాజీనామా చేశారు.ఆదివారం స్థానిక బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.తాను బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి బీఎస్పీలో చేరుతున్నట్టు ప్రకటించారు. పది సంవత్సరాలుగా బీఆర్ఎస్‌లో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేశానని,నాలుగేండ్లుగా ఎంపీటీసీగా కొనసాగుతున్నానని పేర్కొన్నారు.అయినా పార్టీలో సరైన గౌరవం గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఏనాడూ మంత్రి జగదీశ్‌రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామం అభివృద్ధికి సంబంధించి తనకు కలిసి మాట్లాడే అవకాశం తనకు కల్పించలేదని వాపోయారు.గుర్తింపు లేని పార్టీ దగ్గర ఉండలేక బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, సూర్యాపేట బీఎస్పీ ఎమ్మెల్యే వట్టెజానయ్యయాదవ్‌ల నాయకత్వంలో బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం దిశగా కృషి చేస్తానని తెలిపారు.

రెండు రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తి

- శిక్షణకు 2786 మంది
- శిక్షణకు హాజరు కానీ వారిపై ఆర్పీయాక్టు ప్రకారం చర్యలు
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో పీఓలకు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ అన్నారు. ఆదివారం ఐడీఓసీలో సీపీఓ వెంకటేశ్వర్లుతో కలిసి పీఓలు,ఏపీఓలతో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణా కార్యక్రమానికి పీఓలు,ఏపీఓలు 2786 మంది హాజరయ్యారని, అలాగే ఆయా నియోజక వర్గాల నుండి 25 మంది గైర్హాజరయ్యారన్నారు.వారికి సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. గైర్హాజరైన 25 మందికి సోమవారం ఉదయం 10 గంటలకు ఐడీఓసీలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయనైనదన్నారు.రేపు కూడా శిక్షణ కార్యక్రమానికి రాని యెడల వారిపై ఆర్పీ యాక్ట్ 26 ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు.

విద్యార్థి దశ మరపురాని జ్ఞాపకం

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థిదశలో మరపురాని జ్ఞాపకాలను నెమరేసుకుని ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. రాజాబాహుదుర్ వెంకట్‌రామ్‌రెడ్డి ఉన్నత పాఠశాల1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక తిరుమలగ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు.సుమారు 26 ఏళ్ల కింద చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగాక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్య నేర్పిన గురువులను సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు. పూర్వ విద్యార్థులంతా తమ వయస్సును సైతం పక్కన పెట్టి వినోద కార్యక్రమాల్లో పాల్గొని గీతాలాపన చేస్తూ పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అలువాల నంద కిషోర్,షేక్ జహీర్,ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్,డాక్టర్‌రవీందర్,యం.డి.షరీఫ్,కొణతం జగన్‌రెడ్డి, రహీం,స్రవంతి,యోగిత,విజయలక్ష్మీ, రమ్య,ఆర్.కల్పన, రాచర్ల కల్పన, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా అశోక్‌యాదవ్

నవతెలంగాణ-నూతనకల్

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశానుసారం మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షునిగా పసుల అశోక్ యాదవ్‌ను నియమించామని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అశోక్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్ యాదవ్,సామ ఉపేందర్ రెడ్డి,రేణిగుంట రాజలింగం,సురేష్ యాదవ్, బద్రి,మహేష్, క్రాంతి, విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-నూతనకల్

తిరుమలగిరి పట్టణంలో నిర్వహించిన సమర శంఖారావం భారీ బహిరంగ సభకు మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని ఆయా గ్రామాల నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి.సభకు సీఎం కేసీఆర్ హాజరవుతుండడంతో ప్రజలంతా భారీగా బయలుదేరి వెళ్లారని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతుబంధు వంటి అనేక పథకాలే వారి హ్యాట్రిక్ విజయానికి పునాదులు అవుతాయని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.



తరలిన వారిలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందుల దామోదర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, మండలఅధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి ఉన్నారు.

గోదావరి జలాలు తీసుకొచ్చిన చరిత్ర కాంగ్రెస్‌కే దక్కుతుంది

నవతెలంగాణ-తుంగతుర్తి

వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తుంగతుర్తి నియోజకవర్గానికి కాలువలు తొవ్వించి గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొండరాజు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఈ ప్రాంత రైతాంగానికి గోదావరి జలాలు తానే తీసుకొచ్చాననడం ఆయన అవివేకానికి నిదర్శమన్నారు.నియోజకవర్గంలో ఇసుక, ల్యాండ్‌మాఫియాతో పాటు ప్రశ్నించే వారిపై ఎమ్మెల్యే అనుచరులను ప్రోత్సహించి దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామడుగు నవీన్, రవి, జయంత్, వంశీ,పాల్గొన్నారు.

నవతెలంగాణ

విచక్షణతో ఆలోచన చేసి ఓటు వేయాలి

- మల్లయ్యను ఓడించడం కోసం ఏకమైన అగ్రవర్ణాలు
- నాడు తుంగతుర్తి హత్యారాజకీయాలతోరక్తపు టేరులు..నేడు కాళేశ్వరంజలాలతో సస్యశ్యామలం
- కోదాడలో రూ.10 కోట్లతో బీసీభవనం నిర్మిస్తా
- డీకే శివకుమార్ సవాల్ విడ్డూరం
- కాంగ్రెస్ వస్తే కరెంటు పని ఖతం
- కలియుగ వైకుంఠంగా యాదాద్రి
- కోదాడ, ఆలేరు, తిరుమలగిరి ప్రజాఆశీర్వాద బహిరంగ సభల్లో సీఎం కేసీఆర్







నవతెలంగాణ-కోదాడ,తుంగతుర్తి,యాదగిరిగుట్ట

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో జరిగిన ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.బీఆర్ఎస్ అభ్యర్థి మల్లయ్య యాదవ్ బీసీ బిడ్డ అని, జనాభాలో 70శాతం ఉన్న బీసీలు బీసీ చైతన్యం చూపించాలని విజ్ఞప్తి చేశారు.సభలో లొల్లి చేయడం కాదు.. నవంబర్ 30న మల్లయ్య యాదవ్ గెలుపునకు అన్నం, నీళ్ల లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు..సమైక్యాంధ్రాలో జల దోపిడీ జరుగుతుంటే నోరుమూసుకున్న దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులని ధ్వజమెత్తారు.కోదాడ ప్రాంతంలో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు తన దగ్గరికి వచ్చారని..తాను కోదాడ నుండి హాలియా వరకు పాదయాత్ర చేస్తుంటే హుజూర్‌నగర్ ప్రాంతాల్లో భూములపై మోసగడ్డలు ఉన్నాయని రైతులు నీళ్ల కోసం బావులు తవ్వుతున్నారని చెప్పుకొచ్చారు.2000లో తాను మాట్లాడే వరకు కాంగ్రెస్‌లో మాట్లాడే నాథుడే లేడన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాలేశ్వరం జలాలను సాగర్ జలాలతో అనుసంధానం చేశామన్నారు.ఫలితంగా కాలేశ్వరం జలాలు మోతే, నడిగూడెం మండలాలకు పారుతున్నాయన్నారు.ఇటీవల పాదయాత్ర చేసిన కాంగ్రెస్ నాయకులు బట్టి విక్రమార్క కాలేశ్వరం జలాలు మోతె,నడిగూడెం మండలాలకు రావడం లేదని ఆరోపించారన్నారు. సభలో మోతె, నడిగూడెం మండల ప్రజలతో కాలేశ్వరం జలాలు వస్తున్నాయా? రావడం లేదా అని అడిగారు.వస్తున్నాయని చెప్పడంతో కాంగ్రెస్ నాయకులు సిగ్గు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కోదాడలో మల్లయ్య యాదవ్ ఓడిపోతారని టికెట్ ఇవ్వద్దని చెప్పారని, ఓడిపోయిన బాధ లేదని మళ్లీ టికెట్ ఇచ్చానని తెలిపారు.తొలిసారి గెలిచిన మల్లయ్య యాదవ్ ఐదేండ్ల పాటు నియోజకవర్గంలోనే ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా కృషి చేశారన్నారు. ప్రజల మధ్య ఉన్నారని కితాబిచ్చారు. బీసీలు, ఎస్సీలు, మైనార్టీలు ఏకమై మలయాదవును గెలిపించాలని పిలుపునిచ్చారు.కోదాడలో రూ.10 కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు.రూ.70 ఉన్న పింఛన్‌ను పెంచుకుంటూ రాబోయే రోజుల్లో రూ.5000 వరకు ఇస్తామన్నారు. కోదాడ-సూర్యాపేట మధ్య పారిశ్రామికంగా అభివృద్ధి జరిగేందుకు డ్రై పోర్టు నిర్మిస్తానని వరాల జల్లు కురిపించారు.కొంతమంది బలిసిన వాళ్ళు ఏకమై మల్లయ్య యాదవ్ ఓటమికి కుట్రలు పన్నుతున్నారని, ప్రజలంతా ఏకమై కుట్రలను తిప్పి కొట్టాలన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయని దళితబంధు పథకాన్ని తాను అమలు చేస్తుంటే నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజలకు కట్టిన పన్నులు వృధా చేస్తున్నానని ఆరోపిస్తుండడం దారుణమన్నారు.రాబోయే ఐదేండ్లలో రైతుబంధును రూ.16 వేలకు పెంచుతామని స్పష్టం చేశారు.దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా మన రాష్ట్రం ధనిక రాష్ట్రంగా కొనసాగుతున్నామన్నారు. దేశంలో 24 గంటలు కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు.కర్నాటక ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి వచ్చి ఐదుగంటల విద్యుత్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. 24 గంటలు కరెంటు వేస్ట్ అని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తం కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేయడానిన ఖండించారు.కాలేశ్వరం జలాలు పెద్దదేవులపల్లి చెరువులో పడితే శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కృష్టాజలాలతో అనుసంధానమై కోదాడలో రైతులకు పుష్కలంగా నీళ్ల దొరుకుతాయన్నారు. దళితులు,ముస్లిములను కాంగ్రెస్ నాయకులు ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్ప వాళ్ల అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు.యాదవుల జీవనోపాధికి గొర్రెలను పంపిణీ చేసి జీవనోపాధి కల్పించామన్నారు. మలయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, ఎన్నికల పరిశీలకులు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, తెలంగాణ ఉద్యమకారులు శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు విచక్షణతో ఆలోచన చేసి ఓటు వేయాలి

తుంగతుర్తి సమర శంఖారావం సభలో సీఎం కేసీఆర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పూర్వం తుంగతుర్తి నియోజకవర్గం హత్యారాజకీయాలు, బీడుభూములతో కొట్టుమిట్టాడేదని..నేడు ఈ ప్రాంతాన్ని ఎమ్మెల్యే గాదరికిశోర్ గోదావరి జలాలతో సస్యశ్యామలం చేశారని సీఎం కేసీఆర్ అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించిన సమర శంఖారావంసభలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వాల పాలనలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నియోజకవర్గం నీళ్ల సమృద్ధిగా పారుతున్నాయని, దేవాదుల బునాది కాలువ పూర్తయినట్టయితే నియోజకవర్గంలో రెండు లక్షల ఎకరాలకు నీరందుతుందన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని మోసం చేసిందని, చివరకు కేసీఆర్ సచ్చుడో ..తెలంగాణ వచ్చుడో అని పోరాటం చేస్తే చివరకు తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు లేకుండా తెలంగాణ ఇచ్చిన అంటుందన్నారు.తెలంగాణ కోసం మొట్టమొదట జైలుకు వెళ్లిన చెరుకు సుధాకర్, తెలంగాణ కోసం ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్‌చారి లాంటి ఎందరో కృషి మూలంగా తెలంగాణ ఏర్పడిందని స్పష్టం చేశారు.తెలంగాణ ఏర్పాటు అనంతరం సంక్షేమానికి సంబంధించిన పాలన జరుగుతుందని, వలసలు, ఆత్మహత్యలు పూర్తిగా తగ్గాయన్నారు.రైతులకు వ్యవసాయాన్ని పండుగ చేశామన్నారు.నల్లగొండ జిల్లాలోని దామచర్ల లో రూ.30 వేల కోట్లతో యాదాద్రి పవర్‌ప్లాంట్ కడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి రద్దు చేస్తామంటుందని, రైతుల అధికారం కోసమే ధరణి ఏర్పాటు చేశామన్నారు.మూడు గంటల కరెంట్ కావాలో.. 24 గంటలు కరెంట్ కావాలో ప్రజలే ఆలోచించుకోవాలని సూచించారు. ఉద్యమ రోజుల్లో గోదావరి జలాల కోసం కమ్యూనిస్టు యోధుల పేర్లు గోడలపై కనిపించేవని నేడు చెరువులన్నీ మత్తడి దుంకుతున్నాయన్నారు.నియోజకవర్గంలోని తిరుమలగిరిలో పైలట్ ప్రాజెక్టుగా దళిత బంధు ఇవ్వడం జరిగిందన్నారు.వచ్చే ఎన్నికల్లో గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు ఇస్తానని హామీ ఇచ్చారు.పదేండ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని తహతహలాడుతుందన్నారు.ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులను నమ్మకుండా అభివృద్ధికి పట్టం గట్టి గాదరికిశోర్‌కుమార్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, కంచర్ల రామకృష్ణారెడ్డి, చెరుకు సుధాకర్, బీరవోలు రవీందర్‌రెడ్డి, రజాక్ పాల్గొన్నారు.

డీకే శివకుమార్ సవాల్ విడ్డూరం

కలియుగ వైకుంఠంగా యాదాద్రి

ఆలేరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ తనకు సవాల్ విసరడం విడ్డూరంగా ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. 24 గంటలు కరెంటు ఇచ్చే రాష్ట్రం సీఎంను ఐదు గంటల కరెంటు ఇచ్చేటోడు సవాల్ చేస్తాడా? అని ప్రశ్నించారు. ఆలేరు పట్టణంలోని ఆరుట్ల ప్రాంగణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాకముందు ఆలేరు ఎలా ఉండేదో ప్రస్తుతం ఎలా ఉందో పరిశీలన చేసుకోవాలని ప్రజలను కోరారు. సాగు నీరు లేక కరెంటు రాక గోసలు పడ్డ పరిస్థితి ఇక్కడి ప్రజలకు ఉందన్నారు.ప్రజల గురించి ఆలోచించే వారికి ఓటు వేయాలని కోరారు. కలియుగ వైకుంఠంలా యాదాద్రి దేవాలయం నిర్మాణం చేశామన్నారు. తెలంగాణ రాకముందు హైదరాబాద్ షావుకారులు యాదగిరిగుట్ట చుట్టూ భూములను అగ్వకు కొనుక్కొని వెళ్లారన్నారు. తెలంగాణ వచ్చాక ఈ ప్రాంతంలో కోట్ల రూపాయలకు భూముల ధరలు పెరిగాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత తనకు కూతురు లాంటిదని ఆమె అడిగిన ఏ హామీని తాను కాదనకుండా తండ్రిలా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.ప్రధానమంత్రి మోడీ రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంటు లేదని ఒకతెలంగాణలోనే 24 గంటలు కరెంటు వస్తుందన్నారు.కేంద్రం ఎన్ని కుతంత్రాలు చేసినా తాను ఒప్పుకోలేదన్నారు.నాడు కరువు, వలసలు, కబేలాలకు పశువులను పంపే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం సాగు జలాలు రావడంతో ఆ పరిస్థితి మారిందన్నారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 3 గంటల కరెంటు ఉండాలని అంటున్నాడని రైతుల గురించి ఆలోచించే వ్యక్తి ఇట్లనే మాట్లాడుతడా అని ప్రశ్నించారు. ధరణి పోర్టల్ లను బంగాళాఖాతంలో కలుపుతానని కాంగ్రెస్ అంటుందని, ధరణి తీసేస్తే రైతుబంధు ఎలా వస్తుందని ప్రశ్నించారు .కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వస్తే దళారి, పైరవీకారుల రాజ్యం వస్తుందని ఎద్దేశా చేశారు. రాహుల్‌గాంధీకి ఎవుసం ఎరుకనా? ఎద్దు ఎరుకనా? అని ఎద్దేవా చేశారు. ఆయన కూడా ఇక్కడ నాయకుల స్క్రిప్టు చదువుతున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఆలేరు నుండి వలసలు బంద్ అయ్యాయని గుర్తుచేశారు ఎన్నికల అనంతరం బస్వాపురం ద్వారా ఆలేరు ప్రాంతానికి సాగునీరు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి,డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, ప్రొఫెసర్ దినేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి, హాల్డా చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పర్ శంకరయ్య, ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద రవీందర్ పాల్గొన్నారు.

మరోమారు ఆశీర్వదించి గెలిపించండి



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గ మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రగతి పథంలో ముందుకు కొనసాగాలంటే మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని కొనసాగాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ కోరారు.ఆదివారం తిరుమలగిరి మండలకేంద్రంలో సీఎం కేసీఆర్ తుంగతుర్తి సమర శంఖారావం సభలో ఆయన మాట్లాడారు.2001లో పార్టీ స్థాపించిన వాటి నుండి 2014 వరకు అహర్నిశలు కేసీఆర్ వెంటే ఉండి దాదాపు 172 కేసులు పెట్టుకుని, ఆరు నెలలు జైల్లో శిక్ష అనుభవించి ప్రజలందరి ఆకాంక్షలతో కేసీఆర్ అవకాశం ఇస్తే వారి ఆశీర్వాదంతో, దీవెనలతో ఈ నియోజకవర్గానికి 2014లో పోటీ చేసే అవకాశం, 2018లో పోటీ చేసే అవకాశం ఇచ్చి మూడోసారి వారి ఆశీర్వాదంతో 2023 తుంగతుర్తి నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం ఇచ్చారన్నారు. 2014 ముందు తుంగతుర్తి గడ్డ కక్షలు, దౌర్జన్యాలు, కొట్లాటలు పంచాయతీలు రక్తపుటేరులు పారినాయన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పరిపాలన వచ్చిన తర్వాత ఈ తుంగతుర్తి గడ్డమీద కాలేశ్వరం జలాలు, గోదారి జలాలు తీసుకువచ్చి మన రైతుల యొక్క కాళ్ళను తడిపి సస్యశ్యామలం చేశారన్నారు. నాడు నెర్రెలు బారిన నేల నేడు సిరిసంపదలతో తులతూగుతున్నాయాన్నారు. గతంలో 40 వేల ఎకరాలు పారినటువంటి నీరు ఈరోజు 1,50,000 ఎకరాలకు నీరు పారుతున్నాయంటే అపర భగీరథుడు అయిన కేసీఆరే దీనికి కారణమన్నారు. నియోజకవర్గంలో చెరువులని నిండి మత్తడి దునుకుతున్నాయన్నారు. గోదావరి జలాలతో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపారన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఆస్పత్రి, రహదారులు, జాతీయ రహదారులు, విద్యాసంస్థలు, రైతాంగానికి సంబంధించి 24 గంటలు కరెంటు సంబంధించి, 93,000 మందికి రైతుబంధు, 49 వేల మందికి ఆసరా పెన్షన్లు, 11 వేల మందికి కల్యాణలక్ష్మీ,8747 మందికి కేసీఆర్ కిడ్స్ న్యూట్రిషన్ కిట్లు,అర్హులైన వారికి దళిత బంధు, బీసీ బందు అన్నింటిని పూర్తిచేసుకుని తుంగతుర్తి నియోజకవర్గం లో మునుపెన్నడు లేనివిధంగా సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేసుకున్నామన్నారు. నవంబర్ 30 వ తారీకు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ప్రజా సంక్షేమ పాలన కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

- మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం ప్రభుత్వలోపమే
- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ప్రజా సంక్షేమ పాలన కోసం ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆ పార్టీ స్టార్ క్యాంపెనర్, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు.ఆదివారం నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్‌లో ఎంపీ ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నల్గొండ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీముల కరపత్రాలను అందజేశారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నియంత పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. నల్లగొండలో దత్తత తీసుకుంటానని చెప్పి ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగడం పూర్తిగా ప్రభుత్వ లోపమేనన్నారు.విద్రోహ చర్యగా పేర్కొనడం పట్ల కోమటిరెడ్డి ఖండించారు. బ్యారేజ్ కి బాంబులు పెడితే పైకి పేలుతుంది కానీ కిందికి కుంగదన్నారు.చిన్నపిల్లలు అడిగినా ఈ విషయం చెప్తారని తెలిపారు.కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం సునామీలా కొనసాగుతుందన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, స్థానిక కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ సూరెడ్డి సరస్వతి, వైస్ ఎంపీపీ జిల్లా పల్లి పరమేష్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు సమద్ ,సమీ, సాయి శ్రీ సందీప్, బుర్రి రజిత, యాదయ్య, ఖయ్యూం బేగ్, ప్రదీప్ నాయక్, చిన్నాల జానయ్య, వంగాల అనిల్ రెడ్డి, కిన్నర శ్రీనివాస్, దుబ్బ అశోక్ సుందర్, ఇంతియాజ్ హుస్సేన్, అబ్దుల్ ఖాన్, కత్తుల కోటి, లతీఫ్, సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గడిచిన ఐదేండ్లు గుడ్డిగుర్రాల పండ్లు తోమిండ్రా



- ఏడ్చినంత కాలం బతకలేవు
- సాగునీరివ్వని నీకు ఓటు ఎందుకు వేయాలి
- పార్టీ మారి నువ్వు చేసిన అభివృద్ధి ఏమిటి ?
- ఆశీర్వదించండి..ఆరు గ్యారెంటీలు అమలుచేసి తీరుతా
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం
- మండలంలోని జనంపల్లి, ఇస్కిళ్ల, ఉత్తటూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- ఆయా గ్రామాల్లో పలువురు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రామన్నపేట

నిధులు ఉన్న తర్వాత కూడా ధర్మారెడ్డి పల్లి కాల్వ పూర్తి చేయకుండా, సాగునీరు ఇవ్వకుండా ఈ ఐదేళ్ల గుడ్డి గుర్రాల పండ్లు తోమింద్రా అని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఘాటుగా ప్రశ్నించారు. ఆదివారం మండలంలోని జనంపల్లి, ఇస్కిల్లా, ఉత్తటూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ధర్మ రెడ్డి పల్లి, పిలాయిపల్లి, బునాది గాని కాలువల ఆధునికీకరణకు, నిర్మాణానికి రూ.350 కోట్లు మంజూరయ్యాయని, కాంట్రాక్టర్‌ను పని చేయనివ్వలేదని, వారు చేయలేదని కాంట్రాక్టర్ దగ్గర పని గుంజుకుని జిల్లా మంత్రి తన అనుచరులకు ఇచ్చారని ఆయన ఆరోపించారు. బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టును సైతం తన అయామ్ లోనే 96 శాతం పూర్తి చేశారని, ఇంకా కొంత మిగిలి ఉన్న పనిని కూడా ఈ ఎమ్మెల్యే చేతగానితనం వల్ల చేయలేకపోయారన్నారు. మీ బిడ్డగా, మీ కుటుంబంలోని సభ్యునిగా మీ ఊరికి వచ్చాను మీరందరూ ఆశీర్వదించండి కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ, కోమటిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, సీనియర్ న్యాయవాది జినుకల ప్రభాకర్, మైల కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, నాయకులు పున్న రమేష్, పూస బాల బాలకిషన్, మాజీ సర్పంచులు సంగిశెట్టి సుదర్శన్, గెగ్గెలపల్లి యాదిరెడ్డి, జెట్టి బాల మల్లయ్య, ఉప సర్పంచ్ నడిగోటి సైదులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్లమల్ల లింగారెడ్డి, నాయకులు మిర్యాల మల్లేష్, పైళ్ల వెంకట్ రెడ్డి, ఎండి జమీరుద్దీన్, అయ్యాడపు నర్సిరెడ్డి, జేల్లా వెంకటేష్, ఎండి అక్రమ్, కన్నెబోయిన ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాడు ఫ్లోరైడ్ ఇబ్బందులు.. నేడు సాగు, తాగు నీరు

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట/ఆలేరు



తెలంగాణ రాకముందు ఆలేరు ప్రాంతంలో ఫ్లోరైడ్తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారని నేడు అదే ఆలేరులో తాగునీరు సాగునీరు రావడంతో సంతోషంగా ప్రజలు ఉన్నారని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు.ఆదివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ఆలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి చెందిందన్నారు.గతంలో 25వేల ఎకరాలు సాగు అయితే ప్రస్తుతం రెండు లక్షల 16 వేల ఎకరాలు భూమి సాగులోకి వచ్చిందన్నారు.ఆలేరు నియోజకవర్గం లో ఉన్న 1360 దళిత కుటుంబాలకు దళిత బంధు వచ్చేలా చూస్తున్నామన్నారు.కొత్తగా రఘునాథపురం మండలాన్ని ఏర్పాటు చేయాలని ఆలేరు డివిజన్ చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని హర్షం వ్యక్తం చేశారు .వైద్య కళాశాల కూడా మంజూరు చేశారని ధన్యవాదాలు తెలిపారు .తుర్కపల్లి మండలంలో 138 ఎకరాలు స్థలం ఉందని అక్కడ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ని కోరారు.ఆలేరులో కూడా 100 పడకల ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేయాలన్నారు.తుర్కపల్లి ఆత్మకూరు మండలాలకు జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని రాజపేటలో ఐటిఐ ని ఏర్పాటు చేయాలని,బొమ్మలరామారంలో ఉన్న ఇంటర్ కళాశాలను డిగ్రీ కళాశాల గా అప్డేట్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నికోరారు. దాంతోపాటు ఆలేరు మండలం కొలనుపాక లో ఉన్న సోమేశ్వరాలయం కూడా పునర్ నిర్మించి అభివృద్ధి చేయాలని విన్నవించారు.ఇప్పటికే ఆలేరు అభివృద్ధికి అన్ని రకాల కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఇకముందు కూడా అలాగే ఈ నియోజకవర్గంలో దృష్టి సారించాలని విన్నవించారు .రాబోయే ఎన్నికల్లో మూడవసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. తనను కూడా మంచి మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రతిపక్షాలు ఓట్లు వస్తున్నాయని అనవసరపు హామీలతో వస్తారని వారి హామీల నమ్మి మోసపోవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ఆలేర్ నియోజకవర్గంలోని ఎంపీపీలు జడ్పిటిసిలు మండల పార్టీ అధ్యక్షులు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

పైళ్లను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని కునూరు, చందుపట్ల, పెంచికల పహాడ్ గ్రామలలో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఆదివారం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్, సింగల్ విండో మాజీ చైర్మన్ బాలూరి మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ యువ నాయకులు జడల యాషీల్ గౌడ్ ఆయా గ్రామాలలో వేరువేరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలను అందించిందని, ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని మరొకసారి ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, సర్పంచ్ ఆ0కర్ల మురళీకృష్ణ, మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్,

పంజాలను కలిసిన కుంభం అనిల్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్‌ని ఆయన నివాసంలో ఆదివారం భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ లు పాల్గొన్నారు.

మరోసారి మోసం చేయడానికే కేసీఆర్ వచ్చిండు

- కాంగ్రెస్ నాయకుల అరెస్టుపై మండిపడ్డ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



మరోసారి ఆలేరు ప్రజలను మోసం చేయడానికి కెసిఆర్ వచ్చిండు అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం, ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో సాయంత్రం సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఉండడంతో ఆలేరు నియోజకవర్గం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలను, యాదగిరిగుట్ట అభివృద్ధిలో ఉపాధి కోల్పోయిన 300మంది ఆటో కార్మికులను, రఘునాథపురం మండలాల కేంద్రంగా చేయాలని డిమాండ్ చేసిన మండల సాధన సమితి నాయకులను, పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు అని, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఆలేరులో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదని, గతంలో ఇచ్చిన హామీలనే నెరవేర్చని కేసీఆర్ ఇప్పుడు అలేరు లో మళ్ళీ ఎలా వచ్చి ఓట్లు అడుగుతారని బీర్ల ఐలయ్య మండిపడ్డారు. రెండుసార్లు నీకు అధికారం ఇస్తే అభివృద్ధి చేతగాక యాదగిరిగుట్ట అభివృద్ధి పేరు మీద వేల మందికి ఉపాధినీ దూరం చేసినవ్ అని అన్నారు. నియంత పోకడ, ముఖ్యమంత్రి వస్తే కార్యకర్తలను తరలించుకో కానీ కాంగ్రెస్ కార్యకర్తలను జైల్లో పెట్టే సంస్కృతి ఎక్కడిది అని, ఇది ఒక నైజాం పాలన గా ఉంది అని అన్నారు.

పార్టీ మారినా.. కేడర్ మారేనా..!

- పార్టీలు మారుతున్న వారిని ప్రజలు నమ్ముతారా..?
- మద్దతు తెలిపినా.. ఓటు వేస్తారా అనే సందేహం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రస్తుతం చాలామంది నాయకులు తమ వ్యక్తిగత అవసరాలు, పార్టీలో సరైన ప్రాధాన్యత లేదని పార్టీలు మారుతున్నారు. వారు పార్టీ మారినా తమకున్న కేడర్‌ను మెప్పించగలుగుతారా అన్నదే.. ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో దూకుడు పెంచిన పార్టీ నాయకులు పథకాల పేరుతో ఒక్కొక్కరిని తమ పార్టీలో చేర్చుకోవడం మొదలుపెట్టారు. గతంలో ఎడమొఖం పెడముఖంగా ఉన్నా పలు పార్టీల నాయకులు సైతం అధిష్టానం సూచనలతో కలిసి పని చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో కంటే ఈసారి ఎన్నికలు నువ్వా... నేనా.. అన్నట్టుగా ఫోటో పోడిగా ఉండడంతో పేరు ఉన్న నాయకులను పలకరింపులతో ఫిదా చేస్తున్నారు.

చేరికలు పనికొచ్చేనా..?

గ్రామాల్లో ఎన్ని రోజులు వారి వెంట తిరిగే వ్యక్తులను తప్ప మిగతా ఎవరిని పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు అన్ని పార్టీల నాయకులు కుల సంఘాల పెద్దలను, యువకులకు గాలం వేస్తున్నారు, మహిళా లీడర్లతో మాట్లాడి ఏం కావాలో చెప్పండి.. వీలైతే ఇప్పుడే చేస్తాం.. లేకుంటే గెలిచిన వెంటనే పనులు చేసి పెడతామంటూ హామీలిచ్చి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు.ఉదయం ఒక పార్టీలో చేరిన వారు సాయంత్రానికి మరో పార్టీలో చేరుతున్నారు. పూటకోపాటి మారుతున్న నాయకులు ఇచ్చిన మాట ప్రకారం ఓటు వేస్తారా లేదా? అనేది ప్రశ్నార్థకరంగా మారింది. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రజలు కూడా ఎవరిని నిరాశపర్చకుండా అందరికీ మద్దతు తెలుపుతున్నారు.చివరికి ఎవరికి ఓటు వేస్తారనేది తెలియడం లేదు. ఓటర్ నాటిని గుర్తించడం ఈ ఎన్నికల్లో అంత సులువుగా కనిపించడం లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై అవగాహన పెరగడంతో వారికి నచ్చిన వారికే ఓటు వేస్తారన్నది నమ్మలేని నిజం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని నందనం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా అడిషనల్ డీఆర్డిఓ జోజప్పాలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్ర నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతులు కృష్ణారెడ్డి, జంగయ్య, పెంటయ్య, కాసాని జ్ఞానేశ్వర్, సీసీ నర్సింగ్ రావు, వివో ఏ సరిత, కొనుగోలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యం



- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్**

నవతెలంగాణ-చౌటుప్పల్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అవకాశవాద బీఆర్ఎస్ పార్టీని ఓడించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్.డి.జహంగీర్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని సీపీఐ(ఎం) పట్టణ కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు గోశిక స్వామి అధ్యక్షతన ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జహంగీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అవకాశవాద రాజకీయాలకు బీఆర్ఎస్ పెట్టింది పేరని తెలిపారు. మొదటి మేనిఫెస్టోలో పెట్టిన ప్రభుత్వ పథకాలు అమలుచేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి, రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రెండోసారి అధికారంలోకి రావడం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు హామీలను మేనిఫెస్టోలో చేర్చి అవకాశవాద రాజకీయాలకు తెరలేపిన ఘనత బీఆర్ఎస్‌కే చెందుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అవకాశవాదంగా ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సార్వత్రిక ఎన్నికల్లో ఓడించి, తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.పాషా, అవ్వారు రామేశ్వరి, గడ్డం వెంకటేశ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, ఉష్కాగుల రమేశ్, శ్రీనివాస్, బొడ్డు అంజిరెడ్డి, ఎర్ర ఊషయ్య, చీకూరి ఈదయ్య, బత్తుల దాసు, ఎమ్.డి.ఖయ్యూమ్, భావండ్లపల్లి స్వామి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ**

నవతెలంగాణ-బీబీనగర్



జిల్లావ్యాప్తంగా సొసైటీ ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సిసింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మగ్గంపల్లి గుర్రాల దండి గ్రామాల్లో మార్కెట్ కేంద్రాలను వారు పరిశీలించి రైతుల ద్వారా పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లోని సొసైటీ ఐకెపి ద్వారా మార్కెట్లో గత 20 రోజుల నుండి 80 మంది పైగా రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నా పరిస్థితి ఉన్నదని తెలిపారు కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని మార్కెట్ కి తరలించాలని డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా కాల్వలు చెరువులు బావులు బోర్ల కింద నాటు పెట్టిన వరి కోత దశకు వచ్చినాయి అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కేంద్రాలను ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు కాకపోతే జిల్లా వ్యాప్తంగా రైతాంగాన్ని సమీకరించి ఆందోళన చేపడతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు బండారు శ్రీరాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు టంటం వెంకటేష్, రమేష్ నాయక్, రైతులు నరసింహ, లక్ష్మమ్మ, శ్రీనివాస్ రెడ్డి, శైలజ, నాగార్జున, కాసాని పద్మ, విజయ, లీల, హరినాయక్, శంకరయ్య, మైసయ్య, స్వామి పాల్గొన్నారు.

రాజగోపాల్‌రెడ్డికి తప్పని అసమ్మతిసెగ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్, బీజేపీల నుండి నిరసన సెగ మొదలైంది. ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం మునుగోడు టిక్కెట్ ఇవ్వడాన్ని నిరసిస్తూ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు రాజగోపాల్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఆఖరి క్షణంలో బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో ఇటు బీజేపీ అటు కాంగ్రెస్ కార్యకర్తలు కలవర పడుతున్నారు. పార్టీ మారిన వెను వెంటనే అధిష్టానం మునుగోడు టికటివ్వడం వంటి సంఘటనలు కాంగ్రెస్ కార్యకర్తలను మరింత ఆశ్చర్యానికి గురిచేసింది. రాజగోపాల్ రెడ్డి మునుగోడు ఉప ఎన్నికకు కారకుడయ్యారు. ఉప ఎన్నికల ముందు పార్టీలోకి వచ్చిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి కార్యకర్తలు అధైర్య పడద్దనీ తాను కార్యకర్తలకు అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. చలమల కృష్ణారెడ్డికి టికెట్ రాకున్నా మరోసారి అవకాశం రాకపోతుందా అని భావించారు. పార్టీ కోసం భారీ మొత్తంలో ఖర్చుపెట్టి పాల్వాయి స్రవంతి గెలుపు కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. చలమల వర్గీయులు రాజగోపాల్ రెడ్డి రాకను వ్యతిరేకిస్తున్నారు. శనివారం ఆయన దిష్టిబొమ్మను సైతం దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేస్తున్నారు.

కార్యకర్తలు అధైర్య పడొద్దు పోటీలో ఉంటా: చలమల కృష్ణారెడ్డి

తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వలేదని కార్యకర్తలు ఎవరూ అధైర్యపడోద్దని చలమల కృష్ణారెడ్డి సూచించారు. పార్టీ టిక్కెట్ ఇవ్వకపోయినా స్థానిక బిడ్డగా పోటీలో ఉంటానన్నారు. తనకు మోసం చేసిన వాళ్ళు అంతకు అంత అనుభవిస్తారన్నారు. రాజగోపాల్ రెడ్డి స్వార్థం కోసం కాంగ్రెస్ జెండాను కింద పడేసి పోతే పడిపోయిన జెండాను కార్యకర్తలను కాపాడుకున్నానని తిరిగి రాగానే ఆయనకు టికెట్ ఇవ్వడం ఎంతవరకు సరైనదో కార్యకర్తలే నిర్ణయించాలన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన జెడ్పీటీసీ, ఎంపీపీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్ రెడ్డి, జిల్లా ప్రాదేశిక సభ్యులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచిన తాడూరి వెంకట్ రెడ్డి, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు బిజెపిలో చేరారు.గతంలో తాడూరు వెంకట్ రెడ్డి తూప్రాన్ పేట సర్పంచ్ గా పనిచేశారు. మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొలిసారిగా మండలానికి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం ఆందోల్ మైసమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.

రెవెన్యూ డివిజన్' కమిటీ సభ్యుల అరెస్టు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతను గెలిపించాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులను, అఖిలపక్ష నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు ఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. అరెస్టుఅయిన నాయకులు పసుపునూరి వీరేశం, కళ్లెపు అడవయ్య, బెజాడి కుమార్, చెక్క వెంకటేష్, గ్యార నరేష్, భోగ సంతోష్ చిరిగే శ్రీనివాస్. ను ఎమ్మెల్యే గొంగిడి సునీత పోలీస్ చే అక్రమంగా అరెస్టులు చేయించడాన్ని, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందని, ప్రజా సమస్యలను గాలికి వదిలిన టిఆర్ఎస్ పాలకులను ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామం హైదరాబాద్ విజయవాడ రహదారి వద్ద శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ప్రచార రతాన్ని పూజలు చేయించి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో అవినీతి పాలన పోవాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భావించి బీజెపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వచ్చానని అన్నారు. ఆందోల్ మైసమ్మ ఆశీస్సులు నాపై ఉన్నాయని తప్పకుండా మునుగోడు నుండి ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీలు పందుల శ్రీశైలం, జెల్లా వెంకటేషశం, సురిగి శ్రీనివాస్,సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు కొయ్యడ సైదులు గౌడ్, ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్థ వెంకటరెడ్డి,పెద్దగోని రమేష్ గౌడ్ మోగుదాల పరమేష్ పాల్గొన్నారు.

సిరిసిల్ల నుంచి పోచంపల్లికి గ్రేక్లాత్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



సిరిసిల్ల జిల్లా గోదాములలో గ్రేక్లాత్ చీరలు ఆర్డర్ స్టాకు నిలువ ఉండడంతో గోదాములో ఉన్న చేనేత క్లాత్ యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి కనుముక్కల గ్రామంలో హ్యాండ్లూమ్ పార్కులోకి సుమారు 50 డీసీఎం ఆర్టీసీ కార్గో సర్వీస్‌లో తరలించినట్లు టెస్కో జనరల్ మేనేజర్ రఘునందన్‌రావు తెలిపారు. ఎలక్షన్లు ఉండడంతో స్టోరేజీ ఎక్కడ చేయడానికి అవకాశం లేకపోవడం వల్ల ఇక్కడికి తరలిస్తున్నట్లు తెలిపారు. మరికొన్ని వాహనాలు వచ్చే పరిస్థితి ఉందన్నారు.

ఎన్నికల్లో కానుకలు, చీరలు పంచేందుకే కార్గో సర్వీసులంటూ ప్రజల ఆరోపణ..

బీఆర్ఎస్ పార్టీ ఓటర్లను ఆకట్టుకోవడంలో భాగంగానే మద్యం, డబ్బు, కానుకలు పేరిట మహిళలకు చీరలను పంచేందుకు డీసీఎం కార్గో సర్వీసు తీసుకొచ్చారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఈ తంతు కొనసాగుతుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

పైళ్ల సతీమణి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బీబీనగర్



భువనగిరి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి గెలుపు కోసం ఆయన సతీమణి పైళ్ళ వనిత ఆదివారం నాడు బీబీనగర్ మండల కేంద్రంలో తోపాటు రంగాపురం, ఇందిరమ్మ కాలనీ లో స్థానిక జడ్పిటిసి గోలిప్రణిత పింగళ్ రెడ్డి స్థానిక సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్ లతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా వారు బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ సారథ్యంలో తెలంగాణలో సాధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఓటర్లకు తెలియజేస్తూ మూడోసారి భువనగిరి శాసనసభ్యులుగా పైళ్ళ శేఖర్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ మహిళా ఓటర్లను కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
సోమవారం | అక్టోబర్ 30 2023 | www.navatelangana.com

వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండలంలోని నోముల గ్రామపంచాయతీ పరిధిలోగల ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వామపక్ష లౌకికశక్తులను బలపర్చాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు

ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వామపక్షాలను మోసం చేసిందని, ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో వామపక్ష లౌకిక శక్తులకు ఓటు వేయాలని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో సీపీ(ఐ)ఎం మండల కమిటీ సమావేశం సీపీ(ఐ)ఎం నాయకులు కంచర్ల రవి అధ్యక్షతనసమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నియోజకవర్గంలోదళితబంధు, బీసీ బందు, గృహలక్ష్మి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తల తప్ప అర్హులైన నిరుపేదలకు అందలేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ఉపఎన్నికలకు ముందు గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలుఇస్తామని హామీ ఇచ్చి,ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు.మునుగోడు ఉపఎన్నికల్లో కమ్యూనిస్టుల మద్దతు లేకుండా బీఆర్ఎస్ గెలిచేదా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించలేదని, హఠాత్తుగా కేవలం అధికార ప్రభుత్వం 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ఉప ఎన్నికల ముందుప్రజలకు అనేక హామీలు ఇచ్చి,అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, చండూరు మండలసహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సీపీ(ఐ)ఎం సీనియర్ నాయకులుచిట్టిమల్ల లింగయ్య,,కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

రేపు జరగబోయే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మళ్లీ సీఎం కేసీఆర్ ఏ ముఖ్యమంత్రి అవుతారని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని జెడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కొంతమంది నాయకులు తమ అవకాశాల కోసం పార్టీని వీడి ఇతర పార్టీలో చేరుతున్నారని,బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎవరు కూడా అధైర్య పడకుండా ఉండాలన్నారు.ఒక పార్టీలోనుంచి మరొక పార్టీలోకి చేరికలు జరగడం సహజమేనన్నారు.బీఆర్ఎస్ నాయకులు ఎవరు కూడా అధైర్య పడకుండా రేపు జరగబోయేటటువంటి ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ నాయకును అధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా ప్రతి కార్యకర్తా పనిచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కేతావత్ బిల్యానాయక్, జెడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, మారం రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దస్రునాయక్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్‌యాదవ్, టీవీఎన్.రెడ్డి, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎలిమినేటిసాయి, ఉపసర్పంచ్ గంధం సురేష్, సర్పంచులు గుండెబోయిన లింగం యాదవ్, దీప్లాల్ నాయక్, వసు కుల కాశయ్య, తులసిరామ్‌నాయక్ పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో వచ్చేనెల మూడవ తేదీ నుంచి చేపట్టే నామినేషన్ల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వీడియోకాన్ఫరెన్స్‌హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ.వెంకట్‌రెడ్డితో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో పోస్టల్ బ్యాలెట్, సువిధ-అనుమతులు, కౌంటింగ్ హాల్స్ కౌంటింగ్ ఏజెంట్ల నియామకం, నామినేషన్లు, నియమాలు, నిబంధనల గురించి చర్చించారు. నామినేషన్ స్వీకరించే రోజు నుండి ప్రక్రియ ముగింపు వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు ఇతరులను ఎవరు ప్రవేశించకుడదన్నారు. నామినేషన్ వేసే వారితోపాటు మరో నలుగుర్ని అనుమతి ఇస్తామని ఉదయం 11 గంటలకు నుండి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల పక్రియ జరుగుతుందని నామినేషన్ల పూర్తి ప్రక్రియను సీసీ కెమెరాలు,వీడియో గ్రాఫింగ్ చేయబడుతుందన్నారు.నామినేషన్ల ప్రక్రియపై అభ్యర్థులకు తెలియజేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ పీడబ్ల్యూ ఓటర్లు, 80 ఏండ్లు నిండిన వృద్ధులకు ఫామ్12డీ అందజేస్తామన్నారు.పోస్టల్ బ్యాలెట్ సేకరణ బీఎల్‌ఓల విధుల గురించి ప్రజాప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. పోస్టల్ బ్యాలెట్ లకు సంబంధించిన అన్ని వివరాల ప్రజాప్రతినిధులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల ప్రచార అవసరం నిమిత్తం వివిధ రకాల అనుమతుల కోసం సువిధ వైబ్‌సైట్ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహణకు, పార్టీ ర్యాలీలు, పార్టీ వాహనాల కోసం,తాత్కాలిక ఎన్నికల కార్యాలయాలకు,లౌడ్ స్పీకర్ల కోసం,హెలికాప్టర్, హెలిప్యాడ్ల అనుమతుల కోసం సువిధ వెబ్‌సైట్ https://suvidha.eci.gov.in ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కౌంటింగ్‌హాల్స్ సూర్యాపేట జిల్లా పరిధిలో మొత్తం నాలుగు నియోజకవర్గంలో అనగా హుజూర్నగర్ 89, కోదాడ 90, సూర్యాపేట 91 ,తుంగతుర్తి 96, ఎన్నికల నిర్వహణ కోసం పైన పేర్కొనబడిన నాలుగు నియోజకవర్గాల ఓటింగ్ యంత్రాల భద్రత కోసం నియోజకవర్గ కేంద్రాల్లో స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని, 30వ తారీకు పోలింగ్ అనంతరం సూర్యాపేట జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గ సంబంధించిన ఓటింగ్ యంత్రాలు ఈవీఎం, వీవీ ప్యాట్లు అన్ని సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోగల స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామన్నారు.మూడో తేదీన వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో స్ట్రాంగ్ రూములకు ఎదురుగా పక్కన ఏర్పాటు చేయబడిన కౌంటింగ్ సెంటర్లలో నిబంధనల ప్రకారం లెక్కింపు ప్రక్రియ చేపడ్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, నేషనల్ కాంగ్రెస్ నుంచి రాజేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ నుండి ఆబీదు, బీఆర్ఎస్ పార్టీ నుండి సత్యనారాయణ,బీఎస్పీ పార్టీ నుండి స్టాలిన్ ,శ్రీనివాస్, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశాన్ని గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 19, 20 వార్డులలో ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



- సాగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

కాంగ్రెస్‌తోనే రాష్ట అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగర్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తుమ్మడం గ్రామం లోనీ యడవల్లి రంగశాయి రెడ్డి అధ్వర్యంలో లో వడ్డెరి గూడెం సర్పంచ్ గోగుల మహేష్, సూరేపల్లి సర్పంచ్ సంకూరి అండాలు రాంబాబు, రైతుసమన్వయ సమితి మండల సభ్యులు మంగునాయక్‌తో పాటు సుమారు వంద కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వెళ్ళడంతో వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదేండ్లలో చేసిన అభివృద్ధి శూన్యమని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్దే తప్ప చేసిన పనులూ ఏమి లేవని ఎద్దేవా చేశారు. నేడు ప్రజలకూ చెప్పుకోవడానికి ఏమీ లేదని, ఎటుచూసినా అవినీతే కనపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యడవల్లి వల్లభ్‌రెడ్డి మండల అధ్యక్షుడు అంకతి సత్యం, కొండా శ్రీనివాస్‌రెడ్డి,వెంకటరమణ, నర్సింగ్ విజయ్‌కుమార్, అంకతి కృష్ణయ్య, సిడ్డపంగు సైదులు, దేవమంద రవి పాల్గొన్నారు.

తెలంగాణలో పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమం

- 31న జరిగే కేసీఆర్ సభను జయప్రదం చేయండి
- విలేకర్ల సమావేశంలో నల్లమోతు భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణలో అభివృద్ధి సంక్షేమం పరుగులు పడుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు ఆదివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. మిర్యాలగూడ నియోజవర్గంలో 2526 కోట్లతో సంక్షేమం 2937 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని అన్ని గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు ఏర్పాటు చేశానని దామరచర్ల మండలంలో పంటల సాగు కోసం లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేయించినట్టు తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో కేసీఆర్ 15 గ్యారంటీ పథకాలు ప్రకటించారని అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వంలో వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ అందుతుందని కర్ణాటక రాష్ట్రంలో కనీసం ఐదు గంటలు కూడా కరెంటు రావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే జీవితం ఆగమవుతుందని చెప్పారు. కోట్ల రూపాయలతో ఇండోర్ స్టేడియం, జాతీయ నేతల పేర్లతో భవనాలు నిర్మించామన్నారు.కేసీఆర్‌కు మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని, తనను కూడా మరోసారి అవకాశం కల్పించేందుకు ఆశీర్వదించాలని కోరారు. ఈనెల 31న మిర్యాలగూడలో కేసీఆర్ బహిరంగ సభ ఉంటుందని నియోజవర్గ వ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, బీఆర్ఎస్ నాయకులు అన్నబీమోజు నాగార్జునచారి, కుందూరు వీర కోటిరెడ్డి, నారాయణరెడ్డి, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మోసిన్‌అలీ, బాబాయ్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కుర్ర విష్ణు, చౌగాని భిక్షం, సిద్దార్థ, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డి కాల్వను పూర్తిచేసి మీ కాళ్లు కడుగుతా

- వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాల



ధర్మారెడ్డి కాలు వను పూర్తి చేసి రైతుల కాళ్లు కడుగుతానని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడుతూ 2014లో ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత 285 కోట్లు మంజూరు చేయించి కాలువ పనులు జరిపించానని గుర్తు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యే తన స్వంత లాభం చేందాడు తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమిలేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు స్కీములను ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగు నింపుతుందని తెలిపారు. ఆనాడు రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు ఓకెసారి లక్ష రూపాయల మాఫీ చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రూపాయలను రుణ మాఫీ చేస్తుంది అని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు చేసే మాఫీ కనీసం వడ్డీలకు కూడ సరిపోవడ్డం లేదని తెలిపారు.వనిపాకల గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.ఇతర పార్టీ ల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.గ్రామస్తులందరూ తనకు సంపూర్ణ మద్దతునిచ్చి ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో గుడిపాటి లక్ష్మీనరసింహ,కాటం వెంకటేశం,కొలను జనార్ధన్ రెడ్డి,నాగంపెల్లి కిషోర్, వెంకట్ రెడ్డి,కట్టాగూరి మల్లేష్, ధర్మారెడ్డి, నర్రా మోహన్ రెడ్డి,ఏడ్ల మహాలింగం, ఏద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, బొబ్బల రాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించకుంటే మూకుమ్మడి నామినేషన్లు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న తిమ్మాపురం భూ నిర్వాసితులకు వెంటనే డబ్బులు చెల్లించాలని లేనియెడల రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రైతుల పోటీ చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం బస్వాపురం గ్రామంలో చేపడుతున్న రిజర్వాయర్ పనులను బీయన్ తిమ్మాపురం గ్రామం భూ నిర్వాసితులు ఇండ్లు, భూముల నష్టపరిహారం కోసం గతంలో ప్రాజెక్టు దగ్గర పనులను నిలిపి వేసి, ధర్నా నిర్వహించారు. గతంలో ధర్నా నిర్వహించగా అధికారులు వచ్చి నచ్చ జెప్పి మీకు నష్టపరిహారం ఈ నెల 25 తారీఖు వరకు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించకపోవడంతో ప్రాజెక్టు పనులను అడ్డుకున్నారు. ఈ ఎలక్షన్ లో ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ గ్రామం నుంచి రైతులందరూ ఎమ్మెల్యే అభ్యర్థి నామినేషన్ ఏస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్దాస్ రాజ్ కాళభైరవ, జిన్నా మల్లేష్ పిన్నం నారాయణ, జిన్నా క్రిష్ణ,వలందాస్ గండయ్య, నవీన్, కొండల్ రెడ్డి, వీరాస్వామి, శ్రీను, పాండు,గనేష్, బాలయ్య, ఐలయ్య, శ్రీరాములు, మహేష్, బాల్‌నర్సింహ్మా, బాల్‌రాజ్, హరినాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళిత మహిళపై దాడిని ఖండిస్తున్నాం

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల



ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని గోరంట్లలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను ప్రశ్నించిన సీపీఐ(ఎం) మాజీ ఎంపీటీసీ కవిత, కార్యకర్తలపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి తెలిపారు.ఆదివారం ఆయన గోరంట్ల గ్రామంలో పార్టీ సభ్యులతో కలిసి కవితను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 26న గ్రామంలో సంక్షేమపథకాలపై ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్‌ను ప్రశ్నించిన కవితపై బీఆర్ఎస్ అరాచకమూకలు దాడి చేయడం దుర్మార్గమన్నారు.ప్రశ్నించిన వారికి సమాధానం చెప్పి సముదాయించాల్సిన ఎమ్మెల్యే తన వెంట ఉన్న అరాచకమూకలను పురిగొల్పి వారి సమక్షంలో దాడులు చేయించడం సిగ్గుచేటన్నారు. భూస్వాములకు,పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి తుపాకీ తూటాలకు ఎదురుగా నిలిచిన ఈ తుంగతుర్తి నియోజకవర్గంలో సీపీఐ(ఎం)పై దాడులకు పాల్పడితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.దళితబంధు, బీసీబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు,గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలకు హామీ ఇచ్చి పదేండ్ల నుండి ఎదురుచూస్తున్న ప్రజలకు అందకపోవడంతో గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా తిరగబడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందర్నీ తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ప్రభుత్వం అందరికీ సంక్షేమ పథకాలు అందించకపోవడం సరి కాదన్నారు.సీపీఐ(ఎం) శ్రేణులు ఇలాంటి దాడులు, దౌర్జన్యాలకు ఎదురొడ్డినిలిచి ప్రజల తరపున పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ నిర్ణయం ప్రకారం పనిచేసి బీఆర్ఎస్,బీజేపీలను ఓడించాలన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి,జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్‌రెడ్డి, వీరబోయిన రవి,మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, గ్రామ మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవిత గోరంట్ల, గ్రామ శాఖ కార్యదర్శి దీకొండ ఉపేందర్,గ్రామ శాఖ నాయకులు వల్లోజు సైదులు, బద్దం వెంకటరెడ్డి,కన్నె వీరయ్య, గంధసిరి ఎల్లయ్య గంధసిరి నర్సయ్య, దీకొండ రంగయ్య, సోమయ్య, మారిపెద్ది హనుమంతు, తాళ్లపల్లి చంద్రయ్య, మండలనాయకులు చిదిరాళ్ల నారాయణ,పాతూరి మల్లారెడ్డి, ఉల్లూజు రామ్మూర్తి, బ్రహ్మాచారి, వీరయ్య పాల్గొన్నారు.

దేవరకొండలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

- కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ చైర్మెన్, ఎంపీపీ, మాజీ ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గం బీఆర్ఎస్‌ఖాళీ అవుతుంది.కొన్ని నెలలుగా పార్టీలో అసమ్మతి నెలకొంది. ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వల్ల అవమానాలకు గురయ్యామని, మళ్లీ ఆయనకు టికెట్ ఇవ్వద్దని అధిష్టానానికి ఎంత చెప్పినా పార్టీ పట్టించుకోలేదని అసమ్మతి నాయకులు పలుమార్లు వాపోయారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా తీర్మానాలు చేసినప్పటికీ మళ్లీ ఆయనకే టికెట్ కేటాయించిందని వాపోయారు.అయితే ఎమ్మెల్యేను వ్యతిరేకిస్తున్న శాసనమడలి చైర్మెన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి ముఖ్య అనుచరులు దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జానుయాదవ్, మున్సిపల్ మాజీ చైర్మెన్ వడ్త్యా దేవేందర్‌నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సిరందాస్ లక్ష్మమ్మ కృష్ణయ్య,వైస్ చైర్మెన్ దొంతినేని యాదగిరిరావు,సర్పంచులు ఏమిరెడ్డి వెంకట్‌రెడ్డి, దొంతినేని దామోదర్‌రావు,చింతలపూడి ఇందిరా భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ బికునాయక్, తూమ్ శేఖర్‌రెడ్డి,యాసాని హనుమంతురెడ్డి, చంద్రారెడ్డి ,పల్లా భూపతిరెడ్డి,భరత్‌నాయక్, ఎండి అయ్యూబ్, ఇద్రిష్ ,మరి కొంతమంది పార్టీలో చేరారు. వీరందర్ని అధిష్టానం పలుమార్లు పిలిపించి మాట్లాడినప్పటికీ వినిపించుకోలేదు.శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సైతం ఫోన్ ద్వారా సంప్రదించినప్పటికీ వినకపోవడం, శనివారం దేవరకొండకు వచ్చిన విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దేవరకొండ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి ప్రయత్నం చేసినా వినిపించుకోలేదు.దీంతో శనివారం రాత్రి బీఆర్ఎస్ నాయకులు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌పై అసమ్మతి ఎక్కువగా ఉండడంతో పార్టీ అభ్యర్థిని మార్చాలని ఎన్నిసార్లు చెప్పినా అధిష్ఠానం పెడచెవిన పెట్టడంతో తామంతా ముక్కుమ్మడిగా కాంగ్రెస్‌లో చేరామన్నారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం బాలునాయక్ మాట్లాడుతూ నన్ను నమ్ముకుని పార్టీలో చేరిన నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు .అందరికీ అందుబాటులో ఉంటానన్నారు.గతంలో కాంగ్రెస్‌లో తనతో పని చేసిన వారే మీరు ఎప్పుడైనా నావద్దకు రావొచ్చన్నారు.ఈ కార్యక్రమంలో లోకసాని శ్రీధర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి, బాల నారాయణగౌడ్,దొంతినేని వెంకటేశ్వరరావు, కొర్రా రామ్‌సింగ్‌నాయక్, కుమార్‌నాయక్ ,ఉమేర, అశోక్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయాన్ని విధిగా నమోదు చేయాలి

- నవంబర్ 3 న ఎన్నికల సంఘం నియమించిన పరిశీలకుల రాక
- అభ్యర్థి 40 లక్షలకు మించి ఖర్చు చేయొద్దు
- ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలతో జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



ఎన్నికలలో పార్టీలు,అభ్యర్థులు ఖర్చు పెట్టే ఎన్నికల వ్యయ నిర్వహణ సంబంధించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు సహాయ వ్యయ పరిశీలకులు,అకౌంటింగ్ టీమ్‌లు నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధి కారి,కలెక్టర్ అర్‌వీ.కర్ణన్ సూచించారు.ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎంసీసీ నోడల్ అధికారి,జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలన నోడల్ అధికారి సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు,అకౌంటింగ్ టీమ్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల వ్యయ నిర్వహణ పై ఆయన సమీక్షించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఇప్పటి వరకు ఎన్నికల వ్యయం నమోదు, పని తీరుపై ఆయన సమీక్షించారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు.ఈ సందర్భంగా జిల్లాకు ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రానున్నారని, నాటి నుండే ప్రతి అభ్యర్థులు ఖర్చు వ్యయ నిర్వహణ అకౌంటింగ్ టీమ్ రోజు చూడాల్సిన బాధ్యత ఉంటుందన్నారు.వ్యయ నిర్వహణ రిజిస్టర్లు పక్కాగా నిర్వహించేందుకు రోజు వారి నివేదికలు ఎన్నికల కమిషన్‌కు పంపించుటకు ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు.ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీఎస్‌టీ,వీవీటీ, ఫ్లయింగ్ స్క్వాడ్, బృందాలు చురుకుగా,సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ఖర్చుకు సంబంధించి ఏ నమూనాలో వివరాలు ఇవ్వాలో వారికి అవగాహనా కలిగించాలన్నారు. అభ్యర్థి ఎన్నికల ఖర్చులకు ప్రత్యేకంగా ఖాతా తెరవాలని, ఆ ఖాతా ద్వారానే ప్రతి రోజు ఖర్చు లావాదేవీలు జరగాలని, పది వేల రూపాయల కంటే ఖర్చు చేస్తే డీడీ, చెక్కు రూపంలో చెల్లించాలని స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికలలో అభ్యర్థి 40 లక్షల కు మించి ఖర్చు చేయరాదని ఎన్నికల సంఘం పరిమితి నిర్దేశించినట్టు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు, అనుమతులిచ్చే అధికారులతో సమన్వయం చేసుకుంటూ రోజు వారి ఖర్చు వివరాలు నమోదు చేయాలని సామాజిక మాధ్యమాలలో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్‌లు, స్టార్ క్యాంపెనింగ్ తదితర వాటికి సంబందించిన ఖర్చు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఓటరు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. ప్రలోభాలకు, తాయిలాలు లొంగ కుండా ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహనా కలిగించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి హరిసింగ్, జిల్లా ఎన్నికల వ్యయపరిశీలన నోడల్ అధికారి,డీసీఓ ఆర్.కిరణ్ కుమార్,సహాయ వ్యయ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు సీఎం పర్యటన హైలెట్స్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ప్రజాఆశీర్వాద సభకు హాజరైందుకు ఆలేరుకు సీఎం వచ్చారు. ఆయన పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. సాయంత్రం 4 :52 కు ఆలేరుకు హెలికాప్టర్లో వచ్చారు. 4:54 సభాస్థలి వెనుక హెలికాప్టర్ ల్యాండింగ్,4.56 బస్సులో సభాస్థలి వద్దకు, 4.58 నుండి 5 .04 నిమిషాల వరకు బస్సులోనే కెసిఆర్ 5.04 నిమిషాలకు వేదిక పైకి వేదికపైనే సీఎం కేసీఆర్ కు డిసిసిబి చైర్మన్ గోంగిడి మహేందర్ రెడ్డి పాదాభివందనం, సాయంత్రం 5.11 కు సీఎం స్పీచ్ ప్రారంభమైంది. 21 నిమిషాలు ముఖ్యమంత్రి ప్రసంగం కొనసాగింది. అనంతరం హెలికాప్టర్లో హైదరాబాదుకు తిరుగు ప్రయాణమైనాడు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలంలోని బొందుగుల గ్రామంలో సుమారు 150 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆదివారం ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట తన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వంచ వీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగరాజు శ్రీకాంత్, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఇంటింటికీ గ్యారెంటీ స్కీం ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని మల్ల గూడెం రామకుంట సింగారం చెరువు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి ఆరు గ్యారెంటీ స్కీముల ప్రచారాన్ని బొట్టుపెట్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలే సుమలత , మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, పాండు, రంగ నరేష్, మధుసూదన్ రెడ్డి, రాగుల హంసమ్మ , కనకమ్మ, రంగ కనకమ్మ, నాయిని లలిత, కొలిపాక సిద్ధమ్మ, ఎండి అబ్దుల్, ఎండి షరీఫ్ ,ఎండి మగ్దూం, రంగా నరేష్ ,రంగ పాండు , ఎండి జాంగిర్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం అని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఆలేరు నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా వస్తున్న సందర్భంగా ముందస్తు అరెస్టులు చేసిన యాదగిరిగుట్ట పోలీసులు అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా చేయాలని, రాష్ట్రంలో సంక్షేమం నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని, దళితులకు ఇచ్చిన ఉచిత వాగ్దానాలు అమలు చేయలేదని అన్నారు.

గంజాయి పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

మండల కేంద్రంలోని తిమ్మాపురంఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం స్థానిక పోలీసులు వాహనాలనుతనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా జనగాం జిల్లాబచ్చన్నపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు టూ వీలర్ పై రావడంతోవారిని తనిఖీ చేయగావారివద్దఒకకిలో200 గ్రాములగంజాయి లభించడంతో గంజాయిని పట్టుకొని, ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ ఐ నాగరాజు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను విచారించి పూర్తి వివరాలు తెలియజేస్తామని ఎస్ఐ చెప్పారు.

ఎన్నికల పోటీల్లో త్రిబుల్ఆర్ రైతులు

● త్రిబుల్ ఆర్ బాధిత సంఘం అధ్యక్షులు తంగేళ్లపల్లి రవికుమార్



నవతెలంగాణ-భువనగిరిరూరల్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నుంచి త్రిబుల్ ఆర్ రైతులు పోటీ చేయనున్నట్లు త్రిబుల్ఆర్ రైతు బాధితుల సంఘం అధ్యక్షుడు తంగెలపల్లి రవికుమార్ అన్నారు. ఆదివారం వలిగొండ మండలం వర్కట్పల్లిలో 20 గ్రామాల రైతుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎలక్షన్లో ప్రతిగ్రామం నుండి ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్యే అభ్యర్థిలుగా పోటీచేయాలనీ, త్రిబులర్ అలైన్మెంట్ మార్పుకోసం 18 నెలలుగా పోరాటం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోడం లేదన్నారు. రాయగిరిలో ఇద్దరు రైతులు చనిపోయినా ఈ ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు లేదని విమర్శించారు.అనంతరం త్రిబుల్ ఆర్ బాధితుల రైతు సంఘం నాయకులు అవిశెట్టి పాండు యాదవ్ మాట్లాడారు. రైతులంతా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలం నేలపట్ల కుండ్లగూడెం మందొల్ల గూడెం, లింగారెడ్డి గూడెం, తాళ్లసింగారం చౌటుప్పల్ వలిగొండ మండలం వర్కట్పల్లి, గోకారం, పొద్దుటూరు సంగం పైల్వాన్ పురం కంచనపల్లి టేకుల సోమవారం రెడ్ల రేపాక. భువనగిరి మండలం తుక్కాపురం, పెంచికలపాడు, రాయగిరి బాధిత రైతులు, రైతు ప్రతినిదులు తంగెళ్లపల్లి రవికుమార్, రైతునాయకుడు అవిశెట్టి పాండు, మాడుగుల యాదగిరి, గుండు దానయ్య గౌడ్, కొప్పుల యాదిరెడ్డి, వొళ్శూరి బోగయ్య, వెంకటయ్య గౌడ్, పబ్బు శివకుమార్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-రాజపేట

రఘునాథపురంను మండలంగా ఏర్పాటు చేయాలని దీక్ష చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆదివారం ముందస్తుగా అక్రమ అరెస్టు చేశారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ప్రోద్భలంతో కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చల్లూరు చిన్న పోచయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్ ను యువజన నాయకులను అరెస్టు చేసినట్టు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని భోగారం, జనంపల్లి, ఇస్కిల్లా, ఉత్తటూరు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఆదివారం స్థానిక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వేముల వీరేశం పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. బోగారం గ్రామానికి చెందిన టిడిపి మాజీ సర్పంచ్ రాపోల్ శివరంజని బలరాం, వివిధ పార్టీల నాయకులు వనం నరసింహ, రాపోలు సత్యనారాయణ, తిరందాసు లక్ష్మీనారాయణ, గుర్రం లక్ష్మణ్, కందగట్ల భాస్కర్, మెట్టు సురేష్, జనంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొంత పాండు, చాలమల్ల శ్రీనివాస్ రెడ్డి, ఎండి గౌస్, మేడబోయిన చిన్న, మారుసాని వెంకన్న, ఇస్కిల్లా గ్రామ బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి కన్నెబోయిన ఐలయ్య, గెగ్గలపల్లి నరేందర్ రెడ్డి, రాంరెడ్డి, బందెల వెంకన్న, వార్డు సభ్యులు సూరికంటి నరేందర్ రెడ్డి, కన్నెబోయిన సురేష్, వల్లమల్ల వెంకన్న, పోశబోయిన యాదయ్య, మాసంపల్లి లింగయ్య, బందెల బిక్షమ్మ పిండి మల్లేష్, పిండి వెంకన్న, పద్మజ, బందెల లక్ష్మమ్మ, యల్లమ్మ, సునీత, ఉమ, దివ్య, నిఖిత, చందన తో పాటు పలు గ్రామాల చెందిన సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగారం గ్రామ మాజీ సర్పంచ్ లు కూనూర్ గోపాల్, గంపల రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మధ్యపురి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోగు హరిప్రసాద్, నాయకులు బొడ్డు పల్లి లింగయ్య, గంపల జీవన్ రెడ్డి, వనం రవి, జిల్లా వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే అక్రమ అరెస్టులు'



● మండల కార్యదర్శి దూపటివెంకటేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని నెలల తరబడి పోరాడుతున్నటువంటి ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులను స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రోద్భలంతో, ఆలేరు పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని, ఆలేరు సీపీఎం మండల పార్టీ తరుపున మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం ఆ పార్టీ ముఖ్య సభ్యుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యలను ఎత్తి చూపే నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తే మీరు నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలు కాస్త లిప్రజా ఆగ్రహసభలు గా మారుతాయని హెచ్చరించారు. ఇకనైనా ఇచ్చిన హామీలు అమలు అయ్యే విధంగా ముఖ్య మంత్రి ని ఒప్పించి , అలేరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత ఎ మ్మెల్యే గపై ,ఉన్నదని, విద్యసంస్థలు వైద్య సంస్థలు ,పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసి ఆలేరు ను అభివృద్ధి చేయాలని అన్నారు.అక్రమంగా అరెస్ట్ చేసిన అఖిల పక్ష నాయకులను బేషరతు గా విడిచి పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, సత్య రాజయ్య, తులసయ్య, గణేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రాజపేట: కేసీఆర్ పతనానికి ముందస్తు అరెస్టులే నిదర్శనమని ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ కోసం పోరాటం చేస్తున్న అఖిలపక్ష నాయకులను ఆదివారం ముందస్తుగా అరెస్టు చేసి రాజపేట పోలీస్ స్టేషన్లో బంధించడం పట్ల వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్,సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కల్లెపు అడవయ్య, బీ జే పీ ఆలేరు నియోజక వర్గ ఇంచార్జీ చిరిగ శ్రీనివాస్,సీపీఎం జిల్లా నాయకులు ఎం.ఏ.ఎగ్బాల్, వై.ఎస్.ఆర్.టీ పీ ఆలేరు నియోజక వర్గ ఇంచార్జీ గ్యార నరేష్, జూకంటి పౌల్,బోగ సంతోష్, దూసరి రాఘవేంద్ర,ఎం.డీ.సలీం, బందెల సుభాష్,అరెస్టు అయిన రఘునాథ పురం కాంగ్రెస్, బీ జే పీ నాయకులు చల్లూరు చిన్న పోషయ్య, బుడిగ పెంటయ్య, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి,కటకం నగేష్,బింగి రమేష్,కర్నాటి రాజేష్,కలకుంట్ల కొమురయ్య లు ఉన్నారు. అరెస్టులను ఖండిస్తూ, రాజా పేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ప్రింట్ మీడియా జిల్లా నాయకులు ఉప్పల రమేష్, సీపీఐ జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య ఇంజ హేమలత, మండల కార్యదర్శి శివుల్ల లింగం, మూల రాములు, బొద్దుల ఆదినారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

నవతెలంగాణ-పాలకీడు

పాలకీడు మండల రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నారు. అధి కార బీఆర్ఎస్ కు చెందిన ముగ్గురు నాయకులు ఆదివారం ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సజ్జాపురం గ్రామ సర్పంచ్ నరసింహ, చెరువు తండా సర్పంచ్ భర్త కృష్ణ నాయక్, జాన పహాడ్ ఎంపీటీసీ విజయ్ భర్త వెంకట్ నాయక్ లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొద్ది రోజుల క్రితం ఎల్లాపురం గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తీగల శేసిరెడ్డి బిఆర్ఎస్ ను వీడి



కాంగ్రెస్ లో చేరారు. ఆదివారం ఉదయమే మండలానికి చెందిన చెరువు తండ గ్రామంలో శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. జానపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త తండాలో మరో ఇరవై కుటు ంబాలు చేరినట్లు ఆ పార్టీ ప్రకటించింది. కేవలం స్వార్థ ప్రయోజనాలతోనే కొందరు పార్టీలు మారుతున్నారని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందిన ప్రజలు మా వెంటే ఉన్నారని శానంపూడి స్పష్టం చేశారు. ఈ వలసల పై కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎంపీపీ గోపాల్ నాయక్, జడ్పిటిసి బుజ్జి మోతీలాల్ లు స్పందించారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజార్టీ లక్ష్యంగా కృషి చేయాలని బీఆర్ఎస్ వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ నలబోలు నరసింహ ,సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్, కీసర్ల మహేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ చిల్లర స్వామి, నాయకులు పాలకూర్ల యాదయ్య ,గాజుల అంజయ్య, పాలకూర్ల అంజయ్య , సంగిశెట్టి చంద్రయ్య, బండారు రామిరెడ్డి, సంగపాక బిక్షపతి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో తుంగకుమార్ చేరిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పూలే అంబేడ్కర్ రాష్ట్ర కార్యదర్శిగా, బి.ఎస్.పి జిల్లా అధ్య క్షులుగా, ఆలేరు బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసిన, మండలం లోని రాఘవపురం గ్రామానికి చెందిన తుంగ కుమార్, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల. ఐలయ్య సమక్షంలో తమ అనుచరులతో చేరా రు.మధ్యకాలంలో బీఎస్పీకి అంటి ముట్టనట్లు ఉంటున్నార్ను.మొట్టమొదట బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన వంతు బాధ్యతగా పనిచేశారు.

పట్టణంలో బీఎస్పీ జోరు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని పలు వార్డులలో బీఎస్పీ పార్టీకి ప్రజలు, కార్యకర్తలు బ్రహ్మరథం పడుతున్నారు.ఆదివారం స్థానిక 26వ వార్డులో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 800 మంది కార్యకర్తలు బీఎస్పీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి ఆ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్య యాదవ్ పార్టీ కండువాను కప్పి స్వాగతించారు.ర్యాలీ తర్వాత వార్డులలో పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా బహుజనులు అంత ఏకమై తనను గెలిపించాలని కోరారు. రెడ్ల పాలనలో బీసీ,ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని పేర్కొన్నారు. బిఎస్పీకి ఓటు వేస్తే ఆ చర నుంచి విముక్తి పొందవచ్చున్నారు. నామినేషన్ ఫీజు కి డబ్బు లేని జగదీశ్వర్ రెడ్డి వేలకోట్ల రూపాయలు దండుకొని సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల అభివృద్ధి కోసం తన ఉద్యోగాన్ని త్యాగం చేసి బహుజన పార్టీలో చేరారని తెలిపారు.బానిస బతుకు కోసం స్వాతంత్ర్య పోరాటం ఏ విధంగా చేసామో అగ్రకులాల పరిపాలన నుంచి విముక్తి పొందాలంటే ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.అనంతరం పార్టీలో నూతనంగా చేరుతున్న కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వార్డులో భారీగా ర్యాలీ నిర్వహించారు. జానయ్య పై ఆ వార్డు ప్రజలు దారిపొడవునా పూల వర్షం కురిపించారు. అనంతరం యువత గజమాల తో ఆయన్ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో మంద లింగరాజు, జీడి వెంకన్న, పెరుమళ్ళ సునీత, గట్టు గోపి, సూర వెంకన్న, రేణుక, జక్క మహేష్, వజ్జ శంకర్, వల్లపు సైదులు ,బోయపల్లి రవి,తోట శంకరయ్య, బొజ్జా రవి, మంద సాయి, మంద విష్ణు, గొట్టిపర్తి సందీప్, బత్తు క్రిష్ణయ్య పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమర శంఖారావ సభకు విచ్చేయుచున్న సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, కాంగ్రెస్ మండలకార్యనిర్వాహక అధ్యక్షులు ధరావత్ జుమిలాల్‌లను ముందస్తు అరెస్టు చేసి తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షుడు నాని కృష్ణ, ఐవైసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సజన్‌కుమార్, మండల అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు బోడ వెంకటేష్,జిల్లా నాయకులు పేరాల నరేష్,బొనగిరి యశ్వంత్,సాయి,రామకృష్ణ,కృష్ణ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ ఫలితాలు

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమఫలాలు అందుతాయని కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని ఆశీర్వదించాలని చివ్వెంల పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు కోరారు.ఆదివారం మండలంలోని చందుపట్లలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ మేనిఫెస్టోను గడప గడపకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని చెప్పారు.జగదీశ్‌రెడ్డి పదేండ్ల కాలంలో అనేక అభివృద్ధి పనులు చేశారని వివరించారు.జగదీశ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిళ్ళ కృష్ణ, గ్రామ శాఖ శిగ వీరస్వామి, కార్యదర్శి కోడి కృష్ణ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు భారీ షాక్

- 600 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి.నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నారు.నల్గొండ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో నల్గొండ పట్టణంలోని 5వ వార్డులో కంచర్ల ఆనంద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 80 మంది యువకులు, 13వ వార్డుకు చెందిన 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా నల్గొండ మండలంలోని గుండ్లపల్లి, నర్సింగ్ బట్ల, చెన్నుగూడెం, ముషంపల్లి గ్రామాల నుంచి 300 కుటుంబాలు, కనగల్ మండలం దోరేపల్లి, పర్వతగిరి గ్రామాల నుంచి 120 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి హస్తం కండువాలకు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించాలన్నారు. తాను గెలిచిన వెంటనే నల్గొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రోడ్లతో పాటు అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడ తానన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కనగల్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, ముషంపల్లి ఎంపీటీసీ స్వాతి కరుణాకర్, 13వ వార్డు కౌన్సిలర్ గడిగ హిమబిందు శ్రీనివాస్ పాల్గొన్నారు.



సింగిరెడ్డి రమేశ్ రెడ్డి సేవలు మరువలేనివి

నవతెలంగాణ-చిట్యాల

కమ్యూనిస్టు కార్యకర్తగా సింగిరెడ్డి రమేశ్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని సీపీ(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన రమేశ్‌రెడ్డి సంతాప సభకు వారు హాజరై మాట్లాడారు. రమేష్‌రెడ్డి మరణం సీపీ(ఐ)ఎం పార్టీకి తీరని లోటన్నారు.నిరంతరం రైతుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ప్రతి ఆందోళన కార్యక్రమంలో రమేష్‌రెడ్డి పాల్గొనడమే కాకుండా సింగిల్ విండో డైరెక్టర్‌గా, గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యునిగా సేవలందిస్తూ కమ్యూనిస్టుగా మరణించారన్నారు. నీతి, నిజాయతీ విలువలతో కూడిన రాజకీయాలు కమ్యూనిస్టులకే సాధ్యమన్నారు. అంతకుముందు మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు.ఈ



కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం చిట్యాల మండలం రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, సీపీ(ఐ)ఎం మండల నాయకులు మెట్టు నర్సింహ ,మెట్టు పరమేష్, గోపాల్ రెడ్డి, సత్తయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో ఐటీబీపీ ఫోర్స్ కవాతు

నవతెలంగాణ-వేములపల్లి

అసెంబ్లీ ఎన్నికల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతి యుతంగా జరగటానికి ఆదివారం ఐటీబీపీ సెక్షన్ ఫోర్స్‌తో కవాతు నిర్వహించారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన శెట్టిపాలెం, సలుకునూర్, రావులపెంట, ఆమనగల్,మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు గ్రామాలలో 50 మందితో కలిసి కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై డి.విజయ్‌కుమార్, ఏఎస్ఐ నర్సింహారావు, ప్రేమ్‌సింగ్, సైదులు తదితరులు పాల్గొన్నారు

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నవతెలంగాణ-వేములపల్లి

రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని మొలకపట్టణం గ్రామానికి చెందిన నిమ్మల రాంబాబు(32) ఈనెల 26న శెట్టిపాలెం క్రాస్‌రోడ్డు వద్ద అద్దంకి-నార్కట్‌పల్లి రహదారి దాటుతుండగా మిర్యాలగూడ నుండి నల్గొండ వైపు అతివేగంగా వెళ్తున్న ఆటో ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రున్ని స్థానికులు చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నల్లగొండకు తరలించారు. కాగా ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



చిట్యాలలో..

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-డిండి

మండలంలోని బొగలదొన, జేత్యతండా గ్రామ సర్పంచ్ రమావత్ కేళి సూర్యనాయక్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో ప్రతాప్‌నగర్ సర్పంచ్ జరుప్ల లక్ష్మీతిరుపతి నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.వారితో పాటు బీఆర్ఎస్‌కు చెందిన వార్డుసభ్యులు వల్యానాయక్, గోవ్య నాయక్, 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు.

చిట్యాల :చిట్యాల మండలం గుండ్రాంపల్లికి చెందిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారిలో నమ్ముల సందీప్, ఉయ్యాల నవీన్, మహేష్, నవీన్, సాయి కిరణ్, ప్రదీప్, కిరణ్, మణి, కిశోర్, చరణ్ ఉన్నారు.వారికి వేముల వీరేశం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

చిట్యాలలో కేంద్ర సాయుధ, పోలీసు బలగాలు కవాత్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలతో కలిసి ఆదివారం ఫ్లాగ్‌మార్చ్‌లో భాగంగా కవాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కొలను మహేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు భద్రత ఏర్పాట్లు, సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు.

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే..గెలిచేదిబీఆర్ఎస్సే..

నవతెలంగాణ-దేవరకొండ

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే..గెలిచేది బీఆర్ఎస్సేనని దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలోని 17వ వార్డుకు చెందిన 80మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.దేవరకొండ గడ్డ మీద మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని జోస్యంచెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్,వైస్ చైర్మెన్ రహతఅలీ, టీవీఎన్ రెడ్డి,నాయిని సుధీర్‌రెడ్డి,,గాజుల ఆంజనేయులు,స్థానిక కౌన్సిలర్ చిత్రం శ్రీవాణిప్రదీప్,వైస్, చిత్రం ఏసోబు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి అధిక మెజారిటీ ఇవ్వాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామం నుండి నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంకు అధిక మెజారిటీ ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, గ్రామ మాజీ సర్పంచ్ కందిమల్ల శశిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశం ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.సమావేశానికి చిట్యాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశంతో పాటు శశిపాల్‌రెడ్డి విచ్చేసి మాట్లాడారు.గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు విభేదాలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేసి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని కోరారు.

సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని కాంగ్రెస్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. గ్రామంలోని వెంకటేశ్వస్వామి గుడి నుంచి గ్రామంలోని అన్ని వీధులలో కలియ తిరుగుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ వేపలసింగారం గ్రామంలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి చేసినట్లు అన్నారు. గత 20ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో గ్రామ అభివృద్ధి చేయకపోగా గ్రామంలో రాజకీయ కక్షలు పెంచుతూ గ్రామాభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. అనంతరం వేపలసింగారం గ్రామ మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో చైర్మన్, పల్లి నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ నెల 31న హుజూర్‌నగర్‌లో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అన్నెంపు శిరిషాకొండారెడ్డి, జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, రాజమోహన్‌రెడ్డి, విజయభాస్కర్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



అభివృద్ధి సంక్షేమం చూసి చేరికలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

అభివృద్ధి సంక్షేమం చూసి ఆయా పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మండలంలోని రాయినిపాలెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు మాడుగులపల్లి మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన యాభై కుటుంబాలు ఆదివారం భాస్కర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలగాని సౌజన్య శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ ఏఎంసీ డైరెక్టర్ వెలిశెట్టి రామకృష్ణ, పాములపహాడ్ సర్పంచ్ యాతం లక్ష్మీ నరేందర్, ఎంపీటీసీ కలింగారెడ్డి, తుమ్మల ఫణి కుమార్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పోలు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

అమ్మనబోలులో చిరుమర్తి లింగయ్య ప్రచారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలపరిధిలోని అమ్మనబోలు గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ బద్దం వరలక్ష్మి రాంరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా జరిగిన కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు వెట్టిచాకిరి చేస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీల మేనిఫెస్టో లో కార్మికుల సమస్యలను చేర్చాలని కోరారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను పార్టీలు అధికారంలోకి రాగానే తప్పక అమలు చేయాలని కోరారు. గత పది సంవత్సరాల తెలం గాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కార్మికులకు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు , అంగన్వాడి,ఆశ వర్కర్లు తదితర కార్మికులను మోసం చేసిన కేసీఆర్ కు ఈ ఎన్నికల్లో కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు నాగయ్య, శ్రీను, నాగరాజు, రామతులసి,సుశీల, పద్మ గోపమ్మ,సైదమ్మ నరసయ్య, రఘురాం, రమణ, శ్రీలక్ష్మి, భద్రమ్మ, యశోద, విజయలక్ష్మి, రాజు, వెంకటేష్, వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నియంతృత్వ పాలనకు స్వస్తి పలకాలి

నవతెలంగాణ- వలిగొండ రూరల్



రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అరూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, పోలేపాక నరసింహ, పకీర, సుల్తాన్, జానీ, నరేష్, జినుకల బాలరాజు, బొడ్డు వెంకటేష్, జోలం మధు, పాక నవీన్, పాక మత్స్యగిరి, దేశపాక స్వామి, దేశపాక ఊశయ్య, బుర్ర శ్రీశైలం, క్యాదరి నరేష్, సుంకిశాల అశోక్, పోలెపాక నరేష్, పోలెపాక రాజు తదితరులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, సుంకిశాల పరమేష్, బండారు మహిపాల్ రెడ్డి, జినుకల మల్లేష్, చిలుకమర్రి కనకాచారి, కరుణాకర్, ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి



నవతెలంగాణ-భువనగిరి

ఇంటింటి ప్రచారాల్లో భాగంగా భువనగిరి మున్సిపాలిటీ రాయగిరి 4వ వార్డు లో ఎమ్మెల్యే కుమార్తె పైళ్ళ మన్విత రెడ్డి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి నాన్నగారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలుపుతూ ఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, 4వ వార్డు కౌన్సిలర్ అరుణ - పూర్ణచందర్, , మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుల ఏవి కిరణ్, రచ్చ శ్రీనివాస్, ఇట్టాబోయిన గోపాల్, ఈక్బాల్ చౌదరీ, అజీమ్ ఉద్దీన్, కడారీ వినోద్, జిట్ట వేణుగోపాల్, జంగయ్య, అరవింద్, జడల యశీల్, నాగేంద్రబాబు, పెంట నితీష్, నాగారం సూరజ్, నకోటి నగేష్, శివ, అజయ్ పాల్గొన్నారు.

9 ఏండ్లుగా ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపులేదు

నవతెలంగాణ-చింతలపాలెం



గడిచిన తొమ్మిది ఏండ్ల కాలంలో ఆర్ఎంపీ, పీఎంపి, గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించలేదని ఆర్ఎంపి అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల ఆర్ఎంపి, పిఎంపీల, రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆ సంఘం మండల అధ్యక్షులు చింత్రియాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించి మాట్లాడారు. అనంతరం మన్సూర్ అలీ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ప్రతులను బహిరంగంగా ప్రదర్శించి బిఆర్ఎస్ పార్టీలోజరిగిన పరిణామాలను ఆర్ఎంపి, పిఎంపీలకు వివరించారు. అనంతరం ఖమ్మం బాలాజీ చెస్ట్ హాస్పిటల్ డాక్టర్ జి శ్యామ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఆర్ఎంపీ సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి రవిబాబు, మునగాల, మఠంపల్లి మండల ఆర్ఎంపీ సంఘం అధ్యక్షులు ఎరుకల శ్రీశైలం, శంషుద్దీన్, చింతలపాలెం ఆర్ఎంపి సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు, శ్రీనివాసరావు, హసన్, లింగరాజు, శ్రీను, మంగయ్య, అబ్దుల్ రహీం, ఏడుకొండలు, జబ్బార్, బ్రహ్మారెడ్డి, శ్రీనివాస్, మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని ఆర్ఎంపి, పిఎంపీలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాలుగున్నర ఏండ్లలో రూ.4 వేల కోట్లతో అభివృద్ధి



- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్నగర్

నాలుగున్నర సంవత్సరాలలో నియోజకవర్గ పరిధిలో ఏడు మండలాల్లో 4 వేల కోట్ల రూపాయలతో వివిధ రకాలైనటువంటి అభివృద్ధి పనులు చేశానని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ జరిగిన తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈ ప్రాంత వాసిగా ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 80 శాతం పూర్తి చేశానన్నారు నియోజకవర్గ పరిధిలో 140 గ్రామపంచాయతీలలో 105 గ్రామపంచాయతీలలో టిఆర్ఎస్ పార్టీ గెలుచుకుందని అంతేకాకుండా ఎంపీటీసీలు, జడ్పీటీసీలు అత్యధికంగా గెలుచుకున్నామన్నారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు కొంతమంది నాయకులు స్వార్థం తోటి పార్టీని వీడిపోతున్నారని అటువంటివారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు తెలంగాణ ఉద్యమకారులకు ఎప్పటికీ సముచితమైన గౌరవం దక్కుతుందని వారి త్యాగాలు వారి పోరాటాలు మరువలేనివి అన్నారు నియోజకవర్గంలో రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందటానికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సభకు భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు

- కోదాడ పట్టణమంతా గులాబీమయం
- మల్లయ్య యాదవ్‌ను గెలిపించాలంటూ పిలుపు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో ఆదివారం నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం సభ కు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి గులాబీ శ్రేణులు భారీగా తరలివచ్చారు .ఆటోలు ట్రాక్టర్లు ద్విచక్ర వాహనాలు లారీలు బస్సుల్లో ద్విచక్ర వాహనాలతో జనం కదం తొక్కారు. సభా ప్రాంగణం మొత్తం జనంతో కిక్కిరిసిపోయింది . పట్టణమంతా గులాబీ జెండాలతో గులాబీ మయంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ అనుకున్న సమయానికి కొంత ఆలస్యంగా వచ్చినా జనం మాత్రం కదలకుండా సభా ప్రాంగణంలోనే ఉన్నారు. వాహనాలతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. భారీ జనాన్ని చూసి తబ్బి ఉబ్బైనా కేసీఆర్ కోదాడ అభ్యర్థి మల్ల యాదవ్ కు మంచి గాలి ఉందని కితాబు ఇచ్చారు. అసమతి నేతలు చెప్పిన మాటలను కొట్టి పారేశారు. మల్లయ్య యాదవ్ జనంతో ఉన్న మనిషి అని తాను గుర్తించానని బీసీ బిడ్డగా ఆశీర్వదించానని బీసీలు చైతన్యం చూపించి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ఓట్లు వేయించి బంపర్ మెజారిటీతో బొల్లం మల్ల యాదవును గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం మాట్లాడుతున్నంత సేపు సభా ప్రాంగణం మొత్తం చప్పట్లు నినాదాలతో మార్మోగింది. జనం రాకతో సీఎం హామీలతో కోదాడలో కారు జోరు పెరిగిపోయింది. సభ ప్రారంభానికి ముందు ధూంధాం లో అభ్యర్థి ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ చిందులు వేసి జనాన్ని ఉత్తేజపరిచారు. సభ గ్రాండ్ సక్సెస్ కావడం పట్ల మల్లయ్య యాదవ్ హర్షంవ్యక్తం చేశారు.



రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

నవతెలంగాణ-చిలుకూరు

రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం అని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి అన్నారు. ఆదివారం మండలంలోని బేతవోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల సమావేశంలో పాల్గొన్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం ఎవరు ఆపలేరని ఆమె ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గంలో కూడా బి ఆర్ఎస్ పార్టీ నుండి వలసలు అధికంగా వస్తున్నాయన్నారు మండలంలోని బేతావోలు పోలేని గూడెం ఆచార్యుల గూడెం చిన్నారి గూడెం జెర్రీపోతుల గూడెం గ్రామాల నుండి 2000 మంది కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఇదే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నాంది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య జడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు గ్రామ సర్పంచి వట్టికూటి చంద్రకళ నాగయ్య ఉప సర్పంచి బిట్టు అంతయ్య మాజీ ఎంపీపీ బజ్జూరి వెంకటరెడ్డి రెమిడీయాల ఆనందరావు వనపర్తి రామారావు వట్టికూటి ధన మూర్తి ఎస్కే సొందు ఎడవెల్లి పుల్లారావు కొల్లు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



'ఎన్నికల్లో సునీతకు బుద్ధి చెప్పాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరులో కెసిఆర్ సాధారణ ఎన్నికల ఆశీర్వాద సభకు ముందస్తుగా అఖిలపక్ష నాయకులను అరెస్టు చేసి రాజపేట పోలీస్ స్టేషన్లకు తరలించడానికి అఖిలపక్ష నాయకులు సిఐటియు జిల్లా నాయకుడు మొరిగాడి. రమేష్ ,జనశక్తి రాష్ట్ర నాయకులు కెమెడీ.ఉప్పలయ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగ. కుమార్ ,డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి భువనగిరి. గణేష్ ఖండించారు.

ప్రతిపక్షాల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-నాగారం

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సీఎం కేసీఆర్ సమర శంఖారావం సభ సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని కాంగ్రెస్, బీజెపి ప్రతిపక్ష నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకే ముందస్తు అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకట బిక్షం దశరథ కొలిపాక సాయికుమార్ నాగరాజు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చిరంజీవి బిజెపి నాయకులు అనంతుల సోమేష్ కొమురెల్లి రమేష్ శేఖర్ యాకోబు మహేష్ వెంకన్న ఉన్నారు.

సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 31వ తేదీన హుజూర్నగర్ పట్టణానికి సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను హెలిపాడు పనులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ తేదీన హుజూర్నగర్ లో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొంటున్నారని దానికి సంబంధించిన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నానని సభకు వచ్చే ప్రజలకువచ్చేవారికి వెళ్లే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మరియు ఇతర టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.